

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# లక్ష్య సాధనకు కలిసిరండి




- ‘స్వర్ణాంధ్ర విజన్-2047’లో బ్యాంకులూ భాగస్వాములే
- హార్టీకల్చర్, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం
- రైతు ఆత్మహత్య అన్న మాటే వినిపించకూడదు
- ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు బలాన్నివ్వాలి..
- ఎంఎస్ఎంఈల రుణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్దాం
- గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలకూ సహకరించాలి
- ‘పీఎం సూర్యఘర్’ను విజయవంతం చేద్దాం
- ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం
- ఎస్ఎల్‌బీసీలో సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన

- వివరాలు 2లో...

## జగన్‌ది వింత వాదన



- చట్టాలు, రూల్స్ మార్చి ఆయనకు సమయం ఇవ్వలేం
- ప్రతిపక్ష హోదాకు అవసరమైన సంఖ్యాబలం జగన్‌కు లేదు
- అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు
- 22,23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించాం
- ఢిల్లీలో మీడియాతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు

4

# స్పీడ్ పెంచండి




- వివిధ శాఖల డేటా అనుసంధానతపై సీఎం ఆదేశాలు
- శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- సీసీ కెమెరాలు విస్తృతిని పెంచాలని సూచన
- వాట్సాప్ గవర్నెన్స్‌పైనా మరింత ఆలోచన చేయండి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

3



శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

3



## అన్న క్యాంటీన్‌కు రూ.6 లక్షల విరాళం

సీఎంను కలిసి చెక్కు అందించిన రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్

3

ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

## టీడీపీ అభ్యర్థుల విజయం ఖాయం



- సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్రగా రాష్ట్రం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధీమా

5

## పెద్దిరెడ్డి కుటుంబం ఆటవిక సామ్రాజ్యం

- బీహార్ రాజకీయం కూడా దిగదుడుపే
- ఆ పాపాల్లో జగన్‌కూ భాగముంది
- పాపం పండింది.. విజిలెన్స్‌కు దొరికాడు
- విదేశాలకు పారిపోయే అవకాశముంది
- పాసుపోర్టులు స్వాధీనం చేసుకోవాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

8

7



## పెద్దిరెడ్డికి తొత్తులుగా పోలీసులు, అధికారులు

- గత ఎన్నికల్లో ఆయన అనుచరులు వేధించారు
- ఏజెంట్లుగా పనిచేయకుండా కేసులు పెట్టారు
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో బాధితులు
- వైసీపీ నాయకుల భూకబ్జాలపైనా ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన కంభంపాటి, అశోక్‌బాబు

## బడ్జెట్‌పై ముమ్మర కసరత్తు

- వివిధ శాఖల మంత్రులు, అధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల వరుస సమావేశాలు

5

సీఎం చంద్రబాబు అదేశాల మేరకు..

## అత్యంత వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

3

- భక్తులకు ఇబ్బంది లేకుండా శ్రీశైలంలో పకడ్బందీ ఏర్పాట్లు
- 23న సీఎం పట్టువస్త్రాల సమర్పణ
- దేవాదాయ మంత్రి ఆనం వెల్లడి
- ఏర్పాట్లపై మంత్రులు ఆనం, అనిత, అనగాని, జనార్దన్ రెడ్డి సమీక్ష





# లక్ష్య సాధనకు కలిసిరండి



- 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో బ్యాంకులూ భాగస్వాములే
- హార్టీకల్చర్, ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం
- రైతు ఆత్మహత్య అన్న మాటే వినిపించకూడదు
- ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు బలాన్నివ్వాలి..
- ఎంఎస్ఎంఈల రుణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్దాం
- గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలకూ సహకరించాలి
- 'పీఎం సూర్యఘర్'ను విజయవంతం చేద్దాం
- ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం
- ఎస్ఎల్బీసీలో సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన

అమరావతి (చైతన్య రథం): స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లను కోరారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సీఎం అన్నారు. 15శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని... వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం సూచించారు.

వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని... దీనికి బ్యాంకులనుంచి తగిన మద్దతు కావాలని సీఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని... దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టీకల్చర్ సాగు వస్తుందని... దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టీకల్చర్ రైతులకు విరివిగా రుణాలివ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలని కోరారు. అన్ని అర్హతలున్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే మంజూరు చేసే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలుంటే మంచి ఆదాయం వస్తుందని.... డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాలలో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని.... దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని..... పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

## ప్రకృతి సేద్యం 'గేమ్ ఛేంజర్'

బ్యాంకులు రైతులకు రుణాలివ్వడమే కాదు.... సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్‌వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకంవల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలమని అంటూ.. హార్టీకల్చర్ సాగుతోపాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల మాటే వినిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని ప్రభుత్వం అన్వేషిస్తోందని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారంకంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏంచేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈలకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. అది సాకారం కావాలంటే చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## దర్యాప్తు సంస్థలకు సహకరించండి

గత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని... వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని.. దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని... ఈ విచారణకు బ్యాంకునుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సీఎం సూచించారు.

## ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్

కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సీఎం అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నట్టు వివరించారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యమవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా... తమ ఇంటివద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని... వాటికి బ్యాంకులు రుణాలిచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశించారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా' అని అన్నారు.

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... 'రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటు అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ఫైనాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్త్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లును కోరారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం. ఒక ఎంట్రప్రెన్యూర్ విధానానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసంరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పీయం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు.

రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిసెంబరు నెలాఖరుకు రూ.5.4 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా.. రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్యరంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలివ్వాల్సి ఉండగా రూ.79,905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు.

జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్బీఐ ఆర్డీఎఓ బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సమావేశంలో నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్లు, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

- శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- సీసీ కెమెరాలు విస్తృతిని పెంచాలని సూచన
- వాట్సాప్ గవర్నెన్స్‌పైనా మరింత ఆలోచన చేయండి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు

# స్పీడ్ పెంచండి

## వివిధ శాఖల డేటా అనుసంధానతపై సీఎం ఆదేశాలు




అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) పనితీరును ముఖ్యమంత్రి సమీక్షించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. అన్ని శాఖల డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించే పని మరింత వేగవంతం కావాలన్నారు. డేటా మొత్తం ఒకచోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీలాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరుగుపర్చడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతోపాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించేవారికి సాంకేతిక అవరోధాలు లేకుండా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

### శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు

రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలు వినియోగంలో ఉన్నాయని, శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరస్థులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపైన కూడా ముందుగానే నిఘాపెట్టి, నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఏయే దశల్లో ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగం చుకోవడానికి గూగుల్‌సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్త, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా, జీఎస్‌డబ్ల్యు డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.6 లక్షల విరాళం

సీఎంను కలిసి చెక్కు అందించిన రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్



అమరావతి (చైతన్యరథం): అన్న క్యాంటీన్ పథకానికి ది రిటైర్డ్ పవర్ ఇంజ నీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విరాళమి చ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సచి వాలయంలో కలిసి రూ.6,66,666ల చెక్కును అందించారు. పేదవాడు పస్తు లుండకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లకు విరాళాలిచ్చి దాతృత్వం చాటుకున్న అసోసియేషన్ ప్రతి నిధులను ఈ సందర్భంగా సీఎం అభినం దించారు. చెక్కు అందించిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం వెంకటేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ జి.పట్టా భిరామారావు, వై కుమరస్వామి, సెక్రటరీ సాంబశివరావు, ట్రెజరర్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, సభ్యులు డీటీ నాయుడు, మల్లికార్జునరావు ఉన్నారు.

### శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి (చైతన్య రథం): శ్రీకాళహస్తీ శ్వరస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవా లకు ముఖ్యమంత్రి చంద్రబాబుని ఆలయ అధికారులు, అర్చకులు సోమవారం సగౌరవంగా ఆహ్వానించారు. సచివాల యంలో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు కలిసి అందించారు. ఈనెల 21నుంచి మార్చి 6 వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవా లకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆలయ పండి తులు సీఎం చంద్రబాబుకు స్వామివారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు.

### సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు..

## అత్యంత వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు




- భక్తులకు ఇబ్బంది లేకుండా శ్రీశైలంలో పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రతి భక్తుడికీ ఉచితంగా లడ్డూ ప్రసాదం
- 23న సీఎం పట్టువస్త్రాల సమర్పణ
- దేవాదాయ మంత్రి ఆనం వెల్లడి
- ఏర్పాట్లపై మంత్రులు ఆనం, అనిత, అనగాని, జనార్దన్ రెడ్డి సమీక్ష

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై రాష్ట్ర మంత్రులు సోమవారం కీలక సమీక్ష నిర్వహించారు. మల్లన్నను దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ.. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి మార్చి 1 వరకు నిర్వహించనున్నామన్నారు. 23వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు.. శ్రీశైల భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి వార్లకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. 25, 26 తేదీలలో రెండు రోజుల పాటు శ్రీశైలం టోల్‌గేట్ల వద్ద భక్తుల వాహనాలకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అనుమతిస్తామన్నారు.

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని.. శ్రీశైలంలో స్వామి వారిని దర్శించుకొనేందుకు.. నల్లమల అటవీ మార్గంలో వచ్చే భక్తులకు గిరిజన గ్రామాల్లో మంచి నీరు, ఆహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తామన్నారు. అయితే గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం మంది భక్తులు అధికంగా వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల కోసం పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా స్వామి వారి దర్శనానంతరం భక్తులు సత్రాలకు వెళ్లేందుకు, పార్కింగ్ నుంచి సత్రాల వద్దకు వాహనాల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తామన్నారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధానమైన నాలుగు రోజులు.. భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. స్వామి, అమ్మవార్ల దర్శనాలకు సామాన్య భక్తులకు అధిక సమయం కేటాయించి.. వీఐపీ దర్శన సమయాన్ని అవసరమైతే అర్ధగంట పాటు తగ్గించాలని ఇప్పటికే అధికారులకు సూచించామన్నారు. ఇక భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పాతాళగంగ వద్ద రక్షణ కంచెలు, మహిళలు బట్టలు మార్చుకునే గదులకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. మరోవైపు శివదీక్ష భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల భద్రతలో భాగంగా అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని.. అలాగే డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రాకపోకలు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. రోప్ పార్టీలను ఏర్పాటు చేసి.. భక్తులను క్యూలైన్లలోకి పంపిస్తామని.. ఎక్కడా తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

చైతన్యరథం

# జగన్‌ది వింత వాదన

- చట్టాలు, రూల్స్ మార్చి ఆయనకు సమయం ఇవ్వలేం
- ప్రతిపక్ష హోదాకు అవసరమైన సంఖ్యాబలం జగన్‌కు లేదు
- అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు
- 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించాం
- ఢిల్లీలో మీడియాతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు



ఢిల్లీ (చైతన్యరథం): అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైసీపీ నేతలు అనడం వింతగా ఉందని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చురకలు అంటించారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా.. చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి.. ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి అయ్యన్న పాత్రుడు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైసీపీకి లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా అని అయ్యన్న పాత్రుడు అన్నారు. అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో జగన్‌కు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతున్నారన్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు తప్పుబట్టారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైసీపీ ఎమ్మెల్యేలను కోరుతున్నా. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో వైసీపీ నుంచి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు.

## ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని వాటికి హాజరు కావాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం 75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై
# సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

- రాష్ట్రానికి అండగా కేంద్రం
- వైసీపీ హయాంలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి
- వెల్లడించిన నీతి ఆయోగ్ నివేదిక
- కేంద్ర సహకారంతో పుంజుకుంటున్న రాష్ట్రం
- మీడియా సమావేశంలో టీడీపీపీ నేత లావు



ఢిల్లీ(చైతన్యరథం):విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని టీడీపీపీ నేత ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు తెలిపారు. కేంద్రం నుంచి 8 నెలల్లోనే పెద్ద మొత్తంలో నిధులు వచ్చాయన్నారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీలు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ బడ్జెట్లో లేనివాటికి సైతం కేంద్రం సాయం చేస్తోందని వెల్లడించారు. వికసిత్ భారత్లో ఏపీ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. వైసీపీ హయాంలో ఏపీ ఆర్థిక వ్యవస్థ ఎంత దారుణంగా దిగజారింతో నీతి ఆయోగ్ నివేదిక ఇచ్చిందని చెప్పారు. అందులో మొత్తం 18 పెద్ద రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే వాటిలో ఆంధ్రప్రదేశ్‌కు 17వ స్థానం వచ్చిందన్నారు. రెవెన్యూ గ్రోత్ 2018-2019 ఆర్థిక సంవత్సరంలో 17శాతం ఉంటే.. అది 2022-2023 మధ్య 8.9శాతానికి పడిపోయిందన్నారు. ఇక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం చేపట్టక పోవడం వల్ల.. లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్ మానేసి.. ప్రైవేట్ స్కూల్స్‌లో చేరారని వివరించారు. గత ప్రభుత్వానికి సంబంధించిన విద్యా విధానంపై కాగ్ నుంచి దారుణమైన నివేదిక వచ్చిందని తెలిపారు. అప్పుచేయడం తప్పు కాదని.. కానీ దానిని ఎలా వినియోగించాలనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొన్నారు. 2019-2024మధ్య రూ.100 అప్పు తీసుకుంటే రూ.24 మాత్రమే మూలధన వ్యయంకింద ఖర్చుచేశారని నీతి అయోగ్ నివేదికలో స్పష్టం చేసిందన్నారు. 2014-19 మధ్య రూ.వందలో రూ.59 ఖర్చు పెట్టారని నీతిఆయోగ్ చెప్పింది. సంపద సృష్టించి.. అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. దీనిపై దేశం మొత్తం చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు.

పోలవరం ఎత్తుతగ్గించటం లేదన్నారు. ప్రాజెక్ట్ ఎత్తువిషయంలో మాత్రం అపోహలు సృష్టించ వద్దని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు దాని బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12వేలు కోట్లు మాత్రమే ఇచ్చారని వైసీపీ నేతలు అంటున్నారని, అయితే గత వైసీపీ పాలనలో పోలవరం పనులు ఏమాత్రం ముందుకు సాగలేదన్నారు.అదిముందు ఆలోచించాలంటూ వైసీపీ నేతలకు ఎంపీ లావు చురకలంటించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఎన్నో ఉద్యమాల తర్వాత అది ఏర్పాటు అయిందని తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ఆ క్రమంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440కోట్లు నిధులు కేంద్రం కేటాయించిందన్నారు.రాజధాని అమరావతి నిర్మాణం ఏపీ ప్రజలకోరిక అని..ఎన్నికల్లో సైతం అందుకు అనుకూలంగా ప్రజలు తీర్పుఇచ్చారని ఎంపీ లావు గుర్తుచేశారు.

అలాగే విశాఖ రైల్వే జోన్‌తోపాటు పలు సంస్థలకు శంకుస్థాపన చేసుకున్నామని ఆయన వివరించారు. గత ఎనిమిది నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.వచ్చే నాలుగేళ్లలో కూడా ఏపీకి సహకారం అందించాలని ఇప్పటికే కేంద్రాన్ని తాము కోరామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు ఎం శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, బైరెడ్డి శబరి, దగ్గుమళ్ల ప్రసాదరావు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మనదే



- ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి
- ప్రతి ఓటరుని కలిసి ఓటు వేయించాలి
- సీటు త్యాగం చేసిన ఆలపాటికి ఎమ్మెల్సీని బహుమతిగా ఇద్దాం
- ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలతో సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): సాధారణ ఎన్నికల సమయంలో అధినేత చంద్రబాబు మాటకు గౌరవమిచ్చి సీటు త్యాగం చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఎమ్మెల్సీ సీటును బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంఛార్జిలు, కార్యకర్తలతో నిర్వహించిన సోమవారంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలకు ఓట్లు ఎక్కడున్నాయో స్పష్టంగా తెలుస్తాయి, కానీ గ్రాడ్యుయేట్ ఓట్లను మనమే వెతుక్కుంటూ వెళ్లాల్సిన అవసరం ఉంటుందన్నారు. గత ఎన్నికలకు ముందు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లు మనం గెలుచుకున్నందునే.. సాధారణ ఎన్నికలు మనకు సులువయ్యాయన్నారు. ఇంతటి భారీ విజయాన్ని అందించి పెట్టాయి. అదే విధంగా ఇప్పుడు జరిగే గ్రాడ్యుయేట్ ఎన్నికలను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. తద్వారా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సులువుగా గెలుచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.నియోజకవర్గంలో దాదాపు 10వేల ఓట్లున్నాయి. క్లస్టర్ ఇంఛార్జిలు,డివిజన్ ఇంఛార్జిలు ప్రతి ఓటరుని కూడా ప్రత్యక్షంగా వ్యక్తిగతంగా కలిసి ఓటు వేసే విధంగా చూసుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అదే మనం ఇచ్చే గౌరవం అన్నారు. ఎన్నికల్లో గెలిచే వరకు ప్రతి కార్యకర్తా, నాయకుడు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# బడ్జెట్‌పై ముమ్మర కసరత్తు

**- వివిధ శాఖల మంత్రులు, అధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల వరుస సమావేశాలు**




అమరావతి (చైతన్యరథం): 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన మంత్రులు.. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బడ్జెటరీ సమావేశాలు జరిపారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో ఆయా శాఖల మంత్రులు ఆర్థికమంత్రి పయ్యావులకు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తామని మంత్రి పయ్యావుల చెప్పారు. ప్రాధాన్యతల వారీగా ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలనే అంశంపై జాబితా ఇవ్వాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ, గేట్ల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి అవసరమైన బడ్జెట్ ఇవ్వాలని మంత్రి నిమ్మల ప్రతిపాదించారు. వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు, వాటికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులపై ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ప్రతిపాదనలు ఇచ్చారు. మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి పయ్యావుల సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్న విషయాన్ని పయ్యావుల గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని అనవసరపు ఖర్చులు తగ్గించుకుని.. ప్రాధాన్యతల వారీగా బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాలని కోరారు. కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలు.. వాటికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని ఆర్థిక మంత్రి పయ్యావుల సూచించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

# టీడీపీ అభ్యర్థుల విజయం ఖాయం

**సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్రగా రాష్ట్రం - టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధీమా**




ఏలూరు (చైతన్యరథం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం ఖాయమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ విజయం ఖాయమన్నారు. సంపద సృష్టించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రణాళికను సీఎం చంద్రబాబు సిద్ధం చేస్తున్నారన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. పేరాబత్తుల రాజశేఖర్ ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్స్‌కి మధ్య ఒక వారధిలా వ్యవహరించగలరన్నారు. పట్టభద్రులు ఆయనను గెలిపించాల్సిన అవసరముందన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాం. రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు వస్తున్నారు. అపార అనుభవమున్న చంద్రబాబు రాష్ట్రానికి సీఎంగా ఉండడం మన అదృష్టం. గ్రాడ్యుయేట్స్ అందరూ కూడా కూటమి అభ్యర్థిని గెలిపిస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య విలువలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారం మాకు మెండుగా ఉంది. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సహకారం కూడా ఉంది. చంద్రబాబు ఇచ్చిన సూపర్-6 హామీలను అమలుపరుస్తాం. కాస్త సమయమివ్వాల్సిందిగా ప్రజల్ని కోరుతున్నాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో లిక్కర్ స్కామ్ చేసింది. యథేచ్ఛగా ఇసుక దోపిడీ చేసింది. జగన్ ఒక నియంతలా పరిపాలించారు. మళ్లీ వ్యవస్థలన్నింటినీ గాడిలో పెట్టడానికి కాస్త సమయం పడుతుంది. సూపర్ 6 లోని కొన్ని పథకాలను అమలు చేశాం. అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్ల పంపిణీ అమలు చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయబోతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నీ జరుగుతాయి. సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. వైసీపీ నేతలు సంక్షేమం ముసుగులో రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు. అన్నీ బకాయిలు పెట్టి వెళ్లారు. ఆసుపత్రుల బిల్లుల్లో బకాయిలు, పిల్లల ఫీజులు బకాయి, అన్నీ బకాయిలు పెట్టి పోయారు. మేం ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తాం. దీనికంటే ముందు వ్యవస్థల్ని గాడిలో పెట్టాల్సివుంది.

సీఎం చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని గౌరవించే నాయకుడు. అసెంబ్లీకి వచ్చేది లేదు.. ఏం చెప్పాలన్నా మీడియా ముందు చెబుతామని జగన్ అంటున్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం కాదు. చంద్రబాబు తన అనుభవంతో సంపద సృష్టిస్తారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో ముందుకు తీసుకెళ్తారు, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తారని పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

## జర్మనీ నందమూరి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో..

# ఘనంగా 'ఎన్‌బీకే పద్మ భూషణ్' సంబరాలు

- **ఫ్రాంక్‌ఫర్ట్‌లో కోలాహలంగా కార్యక్రమం**
- **పలు నగరాల నుంచి భారీగా హాజరైన అభిమానులు**




ఫ్రాంక్‌ఫర్ట్ (చైతన్యరథం): తెలుగు అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా జర్మనీ దేశంలో అభిమానులు ఘనంగా సంబరాలు జరిపారు. ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో జర్మనీ నందమూరి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో.. ఎన్‌బీకే పద్మ భూషణ్..సంబరాలు కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నూరెంబర్గ్, స్టుట్గార్ట్ సహా జర్మనీలోని వివిధ నగరాల నుండి అభిమానులు హాజరయ్యారు. నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా అభిమానులు ఆయనకు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బాలకృష్ణ ఈ గౌరవాన్ని అందుకోవడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు బాలయ్య క్రమశిక్షణ, సినీ, సమాజ సేవ రంగాల్లో ఆయన చేసిన విశేషమైన కృషిని కొనియాడారు. ఆయన పని తీరును యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరం శ్రమించి ముందుకు సాగాలని సూచించారు. బాలకృష్ణ ఒక నటుడిగానే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ విశేషంగా రాణిస్తూ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో నిర్వహించిన ఈ వేడుక ఎంతో ఉత్సాహభరితంగా సాగి, అభిమానుల హర్షధ్వానాలతో ముగిసింది.

## రింగు రోడ్డును మింగేసి.. ఆసుపత్రిని అడ్డుకుని సిగ్గులేకుండా..

# విడదల గురివింద సామెతలు

**చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి:** సాధారణంగా ఏ ఎన్నికల్లోనైనా గ్రహపాటున ఓటమి పాలైనపుడు పరాజితులు ఒకింత కుంగిపోతారు. కానీ ఆ ప్రభావం కార్యకర్తలపై పడకుండా జాగ్రత్త పడతారు. అనుచరులు నిరుత్సాహానికి గురి కాకుండా జవసత్వాలను కూడగట్టడానికి ప్రయత్నిస్తారు. కానీ మన మాజీమంత్రి విడదల రజని రూటే సెపరేటు. ఎనిమిది నెలలు తెరచాటు నాటకాలతో కాలక్షేపం చేసి వెనకనుండి ఎవరో తరుముకొచ్చినట్లు అకస్మాత్తుగా తెరపైకి వచ్చి వాలిపోయారు, వచ్చీరావడంతోనే కల్లు తాగిన కోతిలా చిందులేయడం మొదలెట్టారు. ఆహార్యం హడావుడి సహజంగానే ఇంపుగా కనిపించినా ఆమె వెలిబుచ్చిన ఆగ్రహావేశాల్లో మాత్రం మహానటులను సైతం తలదన్నే అభినయావేశం తప్ప గతంలో అంటే అధికారంలో ఉండగా చలాయించిన పెత్తనాలు, చేసిన వసూళ్ళు వెలగబెట్టిన బాగోతాలు, చక్కబెట్టిన చీకటి దందాలు, వికృత చేష్టలు, వింత పోకడలు ఆ ముఖారవిందంలో ఏ భంగిమలో చూసినా త్రీడీ ఎఫెక్ట్‌తో కళ్లముందు కొట్టొచ్చినట్లు ఆమె ఫ్లాష్ బ్యాక్ సీన్లు తేజో విరాజితంగా కదలాడుతున్నాయి. వాటిని కప్పిపుచ్చుకోవడానికి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఏదో చేసేస్తున్నారంటూ ఒకే ఒక అంశాన్ని పట్టుకుని గతంలో తాను చేసిన పైశాచిక పనులన్నీ ఎదుటి వారిపై ఆపాదించడానికి చేసిన రజనీ ఆపసోపాలు రవ్వంతైనా రక్తి కట్టలేదనడంలో అతిశయోక్తి కనిపించదు. ఎందుకంటే ఆమె తొలిసారి ఎమ్మెల్యే సీటు తెచ్చుకోవడంలోనే చిలకలూరిపేట నియోజకవర్గాన్నిన్నే నివ్వెరపాటుకు గురిచేసింది. మీరు నీరు పోసి పెంచిన నారును నేను అంటూ టీడీపీ పెద్దాయనను మభ్యపెట్టి మనుగడ సాగించి ఏరు దాటకుండానే తెప్పతగలేసిన రజని కొత్త బ్యానర్‌లో అదృశ్య శక్తి అంకిత భావంతో కాల్‌షీట్ దక్కించుకుని గాలివాటంలో ఎలాగోలా అన్నట్లు శాసనసభ గడప ఎక్కేసింది. సహజంగానే అదృశ్యశక్తి అండ దండలతో కదులుతున్న పావులతో తన చురుకైన కమాండ్ కంట్రోల్లోకి తెచ్చేసుకున్నారు. అలా కలిసొచ్చిన కాలంతో రాజకీయ నావను ప్రాప్తమైన తీరాలవైపు మళ్ళించుకుని తన రాజకీయ సంపదను సుసంపన్నం చేసుకున్నారు. అలా ఊపందుకున్న విడదల రజని ప్రస్థానం రంగుల రాజకీయ చిత్రంగా సాగుతున్న తీరును అంతా ఎవరి ఆలోచనల్లో విశ్లేషించు కుంటుండగా అనూహ్యంగా మంత్రి పదవికి ఎగబాకడం వెనుక అంతారార్థం అదృశ్య శక్తి అభినవ హస్తమేనని అర్థం చేసుకోవడానికి రంగుల రాజకీయ చిత్ర విచిత్రాలు చూసేవారికి ఎంత సమయం కావాలి. కానీ ఆ శక్తి సామర్థ్యాలు ఏపాటివో పసిగట్టేసిన జనం ఆమె విహరిస్తున్న నావను, అమెను కూడా నట్టేట నానబెట్టారు.

ఓటమి ఒత్తిడి నుండి బయట పడే తపనలో ఆమె విశ్రాంతి తీసుకున్న వేళ అను నిత్యం వెంట నిలిచే అదృశ్య శక్తి వెన్నుతట్టి లేపి అధికార పార్టీని ఆడిపోసుకోమంటే తగుదునమ్మా అని మాధ్యమాల ముందుకొచ్చి పేరుకు పత్తిపాటి పుల్లారావు పేరు చెప్పినప్పటికీ మాజీ మంత్రీమణి రజని తన రాజకీయ వికృత చరిత్రనే వినిపించారని రాజకీయ విశ్లేషకులే కాదు, సొంత పార్టీ వాళ్ళు కూడా చెప్పుకుంటున్నారు. దీనితో అదృశ్య శక్తి ప్రయోగించిన మిస్సైల్ మిస్ ఫైర్ అయ్యి విడదల రజనమ్మ గత బాగోతాన్ని కళ్ల ముందుకు తెచ్చుకున్నట్లుయింది. సింహావలోకనం చేసుకుంటే తెలుగుదేశం పార్టీలో ఉన్నంత సేపూ శ్రేణులకు, నాయకులకు ఐటీ మణిమకుటంగా విలసిల్లిన రజని ప్లేటు ఫిరాయించి వైసీపీ పంచన చేరగానే ఆమె దృష్టి, దృక్పథం అన్నీ అదృశ్య శక్తి రూపకంగా మారిపోయాయి. అవి తలుచుకుంటే ఒళు ్ళ గగుర్పొడుస్తుంది. సాక్షాత్తు వైద్యనారాయణుడి ప్రతిరూపమైన ఆరోగ్యశాఖను నిర్వహించిన వనితామణి విడదల రజని ప్రస్థానంలో మనిషన్నవా డిని నిలువెల్లా వణికించే భయంకరమైన సన్నివేశాలు ఉన్నాయంటే విధాత తలపునకు అందని ఆమె వికృత విశ్వరూపం మళ్లీ మళ్లీ తలుచుకోవాల్సిందే. చిలకూలూరిపేట ఎమ్మెల్యేగా గెలవగానే విడదల రజని వికృత విన్యాసాలు మొదలయ్యాయి. మరిది గోపీ తోడయ్యాడు. అదృశ్యహస్తం ఆజ్యం పోస్తుంటే ఆమె ఆగడాలు ఇంతింతై అల్లంతగా జనాన్ని అల్లాడించేంతగా మారిపోయాయి. ఎక్కడో ఆమె ఓ స్కిట్‌ను ప్రాక్టీస్ చేశారు. దానిని అమల్లో పెట్టి ఎదుటివారు ఎంతటి వారైనా అల్లాడించే ప్రక్రియకు పదును పెట్టారు. రాణించారు. రాటు దేలారు. జనం రగిలిపోయేంతగా రెచ్చిపోయారు. అది ఇలా మొదలయింది. హఠాత్తుగా విడదల వారు ఓ ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యేవారు. అధికారులు లంచాలు తీసుకుంటున్నారంటూ ఎడాపెడా వాయించేవారు. ఇదే ఫైనల్ వార్నింగ్ అంటూ ఆమె చేసే పెడబొబ్బలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యేవి. వారెవ్వా... జగనన్న రాజ్యం ఆహా.. ఓహో అనుకునేంతగా సాగేదా స్కిట్.



- ఓటమి మత్తు వీడని మాజీమంత్రి రజని
- తన తప్పులు తానే చెబుతున్న విదుషీమణి
- అక్రమాల పుట్ట, అన్యాయాల అడ్డా
- కల్లుతాగిన కోతి చిందులు

### మరి ఇప్పుడో..

తనను, తన బీనామీ మరిదిని, కుటుంబ సభ్యులను పోలీసు కేసులు పెట్టిస్తావా పుల్లారావ్... అంటూ ఇటీవల మీడియా ముందుకొచ్చి గొంతుచించుకున్న ఓ రజనీ నీవు నేర్పిన విద్య కాదని నీవు మాత్రమే నేర్చుకున్న విద్య అది.. చిలకలూరిపేట ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. అధికారంలోకి వచ్చీ రావడంతోనే సోషల్ మీడియాలో వైసీపీకి వ్యతిరేకంగా యాక్టివ్‌గా ఉన్నారనే నెపంతో పిల్లి కోటి అనే దళితయువకుడిని వెంటాడి వేధించి ఆయనను హింసించడానికి ఏకంగా సూర్యనారాయణ అనే సీఐని నియమించుకుని నడిపిన రాక్షస రాజకీయ క్రీడ విన్యాసం విడదల రజనీదేనా అనేంత అనుమానం కలిగేంత అభినయ మూర్తి విడదల రజని.

### అదృశ్యశక్తి అండదండలతోనే!

పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్న సీనియర్ నేతలను కాదని జగన్‌రెడ్డి అంతటోడు ఈమెకు పదవి కట్టబెట్టారంటే ఆమెలో ఏదో తెలియని ప్రత్యేకత ఉండే ఉంటుందని బయట జనం చెప్పుకునేవారు. అయితే వైసీపీలో అతితక్కువ సమయంలో ఉన్నత స్థానానికి చేరిన విడదల రజనికి ఓ అదృశ్యశక్తి అండ దండలు పుష్కలంగా ఉన్నాయనేది అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ జగరమెరిగిన సత్యమే. అదృశ్యశక్తి అండంతో సొంత పార్టీ ఎంపీ నుంచి కిందస్థాయి కేడర్ వరకు ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించిన చిలకలూరిపేట ఎమ్మెల్యే వసూల్ రాణిగా పేరొందిన విడదల రజని కలెక్షన్ల చిట్టా చూస్తే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సైతం మూర్ఛపోవాల్సివచ్చిందంటే. దటీజ్ ఐటీ రజనీ కాక మరేమిటీ.. మరిదిని కలెక్షన్ ఏజెంటుగా పెట్టుకొని చిలకలూరిపేట నియోజకవర్గంలో యథేచ్ఛగా వసూళ్లపర్వానికి తెరలేపిన రజని నిజస్వరూపాన్ని చైతన్యరథం మీ ముందుకు మళ్లీ తెస్తోంది.

### అంతా మరిది గారి చేతుల మీదుగానే..

విడదల రజని వైసీపీలో తెలివైన రాజకీయవేత్తగా రాణించారు. తన చేతికి మట్టి అంటకుండా ఆమె మరిది విడదల గోపి చేతుల మీదుగా వసూళ్ల కార్యకలాపాలను కొనసాగించారు. వదిన రాష్ట్రస్థాయిలో వ్యవహారాలు చక్కబెడు తుంటే విడదల గోపీ నియోజకవర్గంలో యథేచ్ఛగా దందాల పర్వానికి తెరలేపారు. నియోజకవర్గంలో విడదల గోపి డిఫాక్టో ఎమ్మెల్యేగా మారారు. ఈయన చిలకలూరిపేటలోని బార్లన్నింటినీ హస్తగతం చేసుకున్నారు. సొంతపార్టీలోని మర్రిరాజశేఖర్ వర్గానికి చెందిన నాయుడు రమేష్ బతుకుదెరువుకోసం నిర్వహించుకుంటున్న రెండు బార్లను కూడా బెదిరించి మూసివేయించారు. చిలకలూరిపేటలో బార్లన్నీ గోపి అధీనంలోనే నడిచాయి. ప్రభుత్వం నిర్ణ యించిన ధరలు ఇక్కడి బార్లకు వర్తించలేదు. చిలకలూరిపేట బార్లలో మద్యం ధరలు 50శాతం అధికంగా ఉండేలా రజనీ పటాలం దందా సాగించారు.

### పనికిరాని స్థలాలతో 13కోట్లు హాంఫట్

జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాల సేకరణ పేరుతో దాదాపు 13 కోట్ల రూపాయలు దోచుకున్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల కోసం ఎకరం 10లక్షలు కూడా చేయని పనికిరాని భూములను 30లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వంతో కొనుగోలు చేయించారు. పసుమర్రు పంచాయితీ శివారు గుదేవారిపాలెంలో పనికిరాని భూములను సేకరణలో 13కోట్లరూపాయల అవినీతి చోటుచేసుకుంది. ఇక్కడ ముందస్తుగా కొంతమంది రైతులతో ఒప్పందాలు చేసుకుని ఖాళీనోట్లు, చెక్కులు కూడా తీసుకున్న వ్యవహారం చిలకలూరిపేట కోడై కూసింది.

### రేషన్ మాఫియా

నియోజకవర్గంలో యథేచ్ఛగా సాగుతున్న రేషన్ మాఫియా మంత్రిగారి మరిది అండదండలతో నడిచింది. ఇందుకుగాను నెలకు 10 లక్షల రూపాయలు ముడుపులు అందుకున్నారు. నియోజకవర్గంలో రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా చౌకబియ్యాన్ని పెద్దఎత్తున తరలిస్తున్నా ఇక్కడి అధికారులుగానీ, పోలీసులుగానీ పట్టించుకునే పరిస్థితి లేదు.

### రిజిస్ట్రార్ ఆఫీసులో రజనీ ట్యాక్స్!

చిలకలూరిపేట రిజిస్ట్రార్ ఆఫీసులో సాధారణంగా ఏ రిజిస్ట్రేషన్ జరిగినా అదనంగా 2శాతం వసూలు చేస్తుంటారు. ఇప్పుడు అదనంగా 3 శాతం రజని ట్యాక్స్ కూడా వసూలయ్యేది. మొత్తంగా ప్రభుత్వ ఫీజులకు అదనంగా 5శాతాన్ని చెల్లించాల్సి వచ్చేది. చిలకలూరిపేట పరిధిలో ఏ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరిగినా ఫ్లాట్‌కు 5లక్షల రూపాయలు రజని ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. లేకపోతే కొర్రీలు వేసి సంబంధిత అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయించడం ఆనవాయితీగా సాగించారు.

### గ్రానైట్ లారీల నుంచి వసూళ్లు

ఎటువంటి ఎ ేబిల్లులు లేకుండా పొరుగున ఉన్న ప్రకాశం జిల్లా అద్దంకి, మార్టూరు నుంచి చిలకలూరిపేట మీదుగా గ్రానైట్ పెద్దఎత్తున తరలిపోయింది. ఇందుకుగాను లారీకి 10 వేల రూపాయలు వసూలు రజని ట్యాక్స్ వసూలు చేశారు. ప్రతిరోజూ 30లారీలకు పైగా గ్రానైట్ తరలిపోయింది. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇసుక డంపింగ్ యార్డును పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇక్కడనుంచి ఎటువంటి బిల్లులు లేకుండా లారీ 20 వేలరూపాయల చొప్పున తీసుకొని కావాల్సిన వారికి విక్రయించారు.

### స్టోన్ క్రషర్ల నుంచి భారీగా ముడుపులు

చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని స్టోన్ క్రషర్స్ యజమానులు ఏడాదికి 5కోట్లరూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకుగాను మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించకుండా విడదల రజని సుదర్శన చక్రం తిప్పారు. చిలకలూరిపేట పరిధిలో తిరిగే క్వారీ డస్ట్, గ్రావెల్ లారీలు ఏవైనా బండికి వెయ్యిరూపాయల చొప్పున రజని ట్యాక్స్ వసూలు చేశారు. ఈ రూపంలో నెలకు దాదాపు 50లక్షల రూపాయలు వసూలు చేశారు.

### అడ్డగోలు వ్యవహారాలకు అడ్డొస్తే వేటే!

చిలకలూరిపేటకు చెందిన ఎస్టీ మహిళా టీచర్ ధనలక్ష్మిని తాను చెప్పిన వారిని విద్యాకమిటీ చైర్మన్‌గా నియమించలేదని వేధించి సస్పెండ్ చేయించారు. చివరకు ఆమె కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వాసుపత్రిలో గత ప్రభుత్వ హయాంలో రెండు అంతస్తులకు నిధులు మంజూరు కాగా, ఒక అంతస్తుతో సరిపెట్టి కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి నిధులు దిగమింగారు. చిలకలూరిపేట పట్టణంలో చిన్నపిల్లలకు ఏకైక రిక్రియేషన్‌గా ఉన్న గాంధీపార్కును అన్ని రాజకీయపక్షాలు వద్దని చెబుతున్నా ఏకపక్షంగా తాకట్టుపెట్టేశారు. మాజీమంత్రి విడదల రజని, ఆయన మరిది గోపి అరాచకాలను సొంత పార్టీ నేతలే ప్రశ్నించినా వారికి పోలీసుల నుంచి వేధింపులు తప్పలేదు. అడ్డగోలు అవినీతిని ప్రశ్నించిన వారికి తమదైన శైలిలో చుక్కలు చూపించారు.

### వందలకోట్ల యడవల్లి భూములకు ఎసరు!

బలహీన వర్గాల ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికైన రజని ఆ వర్గాన్ని అణగదొక్కడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. వీకర్ సెక్షన్ సొసైటీకి చెందిన కోట్లాదిరూపాయల విలువైన ఎస్సీ, బీసీలకు చెందిన యడవల్లి భూములను నామమాత్రపు ధర చెల్లించి ఇటీవల బలవంతంగా ప్రభుత్వానికి అప్పగించేశారు. తర్వాత వీటిని ఏపీఎండీసీకి అప్పగించి ఓపెన్ బహిరంగ వేలానికి ఆన్‌లైన్లో టెండర్లు పిలిచారు. యడవల్లి భూములు మొత్తం 192 ఎకరాలు కాగా, ఇందులో 160మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు వీకర్ సెక్షన్ సొసైటీగా ఏర్పడి దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్నారు. వైవీపీ అధికారంలోకి వస్తే ఈ భూముల న్నింటికీ పట్టాలు ఇప్పించి న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో సాక్షాత్తు సీఎం జగన్ హామీ ఇచ్చారు. అయితే కొంతకాలం క్రితం ఈ భూముల్లో విలువైన బ్లాక్ పెరల్ గ్రానైట్ ఉందని తేలడంతో స్థానిక మంత్రి అండదండలతో ముఖ్యమంత్రి బంధువులు ప్రతాపరెడ్డి, అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి రంగంలోకి దిగారు. ఒక్కొక్క ఎకరాకు 8లక్షల రూపాయల చొప్పున ఇచ్చి బలవంతంగా ఖాళీ చేయించారు. కోటప్పకొండకు వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న ఇక్కడి భూములు ఎకరా కోటి రూపాయలకు పైగా పలుకుతుండగా, నామమాత్రపు ధర ఇచ్చి ఎస్సీ, ఎస్టీ,బీసీల నోరుగొట్టారు. ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధిగా విడదల వారు యథావిధిగా సహకరించారు.

**కొసమెరుపు:**

**2019 తెలుగుదేశం పార్టీ అమల్లోకి తెచ్చిన రింగ్‌రోడ్డు పనులను అర్థాంతరంగా ఆపేసి ఆదిలోనే అక్షరాలా 45 కోట్ల రూపాయలు మింగేసిన అనకొండ విడదల రజని.**

**టీడీపీ హయాంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రిని అర్థాంతరంగా ఆపేసి అందినకాడికి దోచేసిన రజని సామాన్యురాలు కాదు. కాదంటారా?**

# పెద్దిరెడ్డికి తొత్తులుగా పోలీసులు, అధికారులు

- గత ఎన్నికల్లో ఆయన అనుచరులు వేధించారు
- ఏజెంట్లుగా పనిచేయకుండా కేసులు పెట్టారు
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో బాధితులు
- వైసీపీ నాయకుల భూకబ్జాలపైనా ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన కంభంపాటి, అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): తమపై పెద్దిరెడ్డి, వారి అనుచరులు అక్రమ కేసులు పెట్టి హింసించి గత ఎన్నికల్లో టీడీపీ తరపున ఎలక్షన్ ఏజెంట్లుగా పని చేయకుండా తమను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేశారని చిత్తూరు జిల్లా సదుం మండలానికి చెందిన జి.సుబ్బరాజు, ఎల్లప్ప ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యా దు చేశారు. నేటికీ స్థానిక పోలీసులు, అధికారులు పెద్దిరెడ్డి కుటుంబానికి తొత్తులుగా పనిచేస్తున్నారని.. కేసులు పెట్టినా పట్టించుకోవడం లేదని తెలిపారు. టీడీపీ సానుభూతి పరుల సమస్యలంటేనే పక్కన పెడుతున్నారని వివరించారు. దీనిపై విచారించి ఆ అధి కారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్‌రావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, బ్రాహ్మణ సాధికార సమి తి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ అర్జీలు స్వీకరించారు.

– గత 30 ఏళ్లుగా టీడీపీ కార్యకర్తలుగా ఉన్న తాము వైసీపీ నాయకుల మాట విన లేదని భూమిని కబ్జా చేసి రికార్డులు మార్చి షేక్ ఖాతిజాబీ పేరున మార్చారని కడప జిల్లా గోపవరం మండలానికి చెందిన వైకుంఠం రామకేశయ్య ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు విచారించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

– తనకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని వల్లంకి రాజారావు వారి కుటుంబసభ్యులు ఆక్రమించుకున్నారని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన బల్లంకి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. వారి కబ్జా నుండి తన ఇంటిని విడిపించాలని వేడుకున్నాడు.

–క్రికెట్ బెట్టింగ్, దొంగ లాటరీ వ్యాపారంతో తెనాలి పట్టణ వైసీపీ కౌన్సిలర్ పారం సంజీవరెడ్డి సమాజాన్ని చెడగొడుతున్నాడని... అతనిపై విచారణ జరిపించి చర్యలు తీసు కోవాలని తెనాలికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.

– కోర్టులో ఉన్న భూమికి రూ.10 లక్షలు లంచం తీసుకుని మ్యూటేషన్ చేసిన తహసీల్దారు గోపాలకృష్ణపై చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా తెనాలి మండలం గుడివాడ గ్రామానికి చెందిన గరికపాటి లింగారావు ఫిర్యాదు చేశారు.

– గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామా భివృద్ధికి సహకరించాలని అల్లూరి జిల్లా ఏటపాక మండలం గౌరీదేవి పేటకు చెందిన రంగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూల్చి కొత్తది నిర్మించాలని కోరారు.

– తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామానికి చెందిన కాశీ విజయలక్ష్మి తెలిపారు. అధికారులకు అర్జీలు పెట్టుకున్న పట్టించుకోవడం లేదని.. తన భూసమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

– తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన అన్న అక్రమంగా మొత్తం ఒక్కడే తన పేరు మీద ఎక్కించుకున్నాడని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన పండు తిరుపతిదాసు ఫిర్యాదు చేశారు. అధికారులు విచారించి తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశాడు.

– తమ భూమిని మరొకరి పేరుపై తప్పుగా ఆన్‌లైన్ చేశారని.. దాన్ని సరిచేసి తమ భూమి తమకు ఆన్‌లైన్ అయ్యేలా చూడాలని అన్నమయ్య జిల్లా మొలకల చెరువు మండ లం నాయునిచెరువుపల్లె గ్రామానికి చెందిన గుండాల శ్రీనివాసులు కోరాడు.

– శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం తలమర్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన జి.విజయ్‌కుమార్ సమస్యను వివరిస్తూ తాము గత 20 ఏళ్ల నుంచి సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ లో పనిచేస్తున్నామని వివరించారు. 2019 వరకు తమకు జీతాలు సక్రమంగా అందాయని. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వంలో తమకు రావాల్సిన జీతాలను శ్రీ లక్ష్మీ నరసింహా మోటార్ ఇండస్ట్రీ వారు ఇవ్వలేదని తెలిపారు. వారు బిల్లులు చేసుకుని తమకు జీతాలు ఎగ్గొట్టారని.. న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశాడు.

– తాను టీడీపీకి సానుభూతిపరుడినని గత ప్రభుత్వం తనకు వస్తున్న పింఛన్‌ను అకారణంగా తొలగించిందని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తిమ్మసము ద్రం గ్రామానికి చెందిన రామయ్య ఫిర్యాదు చేశాడు. తనకు తొలగించిన పింఛన్‌ను పునరుద్ధరించి న్యాయం చేయాలని కోరారు.

– తనను కులాంతర వివాహం చేసుకున్న తన భర్త మోడెం స్వామికొండ పెళ్లి అనం తరం విడాకుల కోసం చిత్ర హింసలు పెట్టాడని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన గొర్ల శిరీష ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న బంగారం డబ్బులు తీసుకుని తనకు తెలి యకుండా మరో పెళ్లి చేసుకున్నాడని..అతనిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేసింది.







# దేశవ్యాప్తంగా బోదకాలు నివారణ కార్యక్రమం

- 111 జిల్లాల్లో మందుల పంపిణీకి చర్యలు
- మొదటి విడత ప్రారంభించిన కేంద్రమంత్రి నడ్డా
- ఏపీలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి సత్యకుమార్
- రాష్ట్రంలో మొత్తం 41 వేల బోదకాలు బాధితులు
- గత పదేళ్లలో దాదాపు 200 మందికి వ్యాధి సంక్రమణ
- వ్యాధి నివారకు ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడి



అమరావతి(చైతన్యరథం): దేశవ్యాప్తంగా 2030 నాటికి బోదకాలు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో ఈ వ్యాధి నివారణ మందులు పంపిణీ చేశారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌గా పిలవబడే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జగత్‌ప్రకాష్ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. మంగళగిరి ఏపీఐఐసీ టవర్స్ ఆరోగ్య శాఖ కార్యాల యం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబా బు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీర పాండియన్, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. నడ్డా తన ప్రసంగంలో వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశం ముందుకు సాగుతున్నందున 2030 నాటికి దేశంలో బోదకాలు విస్తరణను పూర్తిగా నిర్మూలించి సమష్టి ప్రయత్నంగా విజయం సాధించేందుకు మంత్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో బోదకాలు వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాల ని ఆకాంక్షించారు. ఈ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ వివరిస్తూ ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. దోమకాటు ద్వారా వ్యాప్తి చెందే బోదకాలు నిర్మూలనకు ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో వ్యాధి నిరోధక మందుల సరఫరా జరుగుతుందని తెలిపారు. కాగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని విజయనగరం జిల్లా గుర్ల, పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలాల్లో మందుల పంపిణీ చేపట్టారు. రెండేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారిని మినహాయించి ఇతరులకు మందులు పంపిణీ చేస్తారు. అర్హులైన ప్రతిఒక్కరికీ వయ సును బట్టి తగు మోతాదులో డీఈసీ(డై ఇథైల్ కార్బామజైన్), అల్బెండజోల్ బిళ్లలను పంపిణీ చేస్తారు.

ఈ మేరకు గుర్ల మండలంలో 61,015 మందికి, బలిజిపేట మండలంలో 57,875 మందికి బోదకాలు నివారణ మందుల పంపిణీ చేపట్టారు. మొత్తంగా 4,16,116 మందు బిళ్లలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మొత్తం 40,877 బోదకాలు వ్యాధిగ్రస్థులు ఉన్నారు. ఈ వ్యాధి నిరోధక కార్యక్రమాల ఫలితంగా వ్యాధి విస్తరణ తగ్గుముఖం పట్టి 2014 నుంచి 196 మంది మాత్రమే ఈ వ్యాధి బారిన పడ్డారు. ఇందులో అత్యధికంగా అవిభక్త విజయనగరం జిల్లాలో 77 మందికి సంక్రమించింది. 50 మంది వ్యాధిగ్రస్థులతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో ఉంది. కేంద్రం రూపొందించిన నియమాల మేరకు ఒక శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు బోదకాలు వ్యాపిస్తే ఆ ప్రాంతాల్లో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపడతారు. అనంతరం సత్యకుమార్ యాదవ్ బోదకాలు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లు, కరప్రతాలను విడుదల చేశారు.

# పెద్దిరెడ్డి కుటుంబం ఆటవిక సామ్రాజ్యం

- రాష్ట్రంలో మాఫియాలా తయారైంది
- బీహార్ రాజకీయం కూడా దిగదుడుపే
- ఆయన పాపాల్లో జగన్‌కూ భాగముంది
- అటవీ భూములను కూడా ఆక్రమించారు
- పాపం పండింది. విజిలెన్స్‌కు దొరికాడు
- విదేశాలకు పారిపోయే అవకాశముంది
- పాసుపోర్టులు స్వాధీనం చేసుకోవాలి
- అక్రమాలపై విచారణ జరిపించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో పెద్దిరెడ్డి కుటుంబం ఒక మాఫియాలా తయారై ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తన అక్రమ సంపాదనతో జగన్‌ను పడగొట్టి తాను ముఖ్యమంత్రి కావాలని కూడా పెద్దిరెడ్డి అనేకసార్లు ప్రయ త్నించారు. పెద్దిరెడ్డి కుటుంబం అధికారాన్ని గుప్పెట్లో పెట్టుకుని గనులు, ఖనిజం, ఇసుక, ప్రభుత్వ స్థలాలు, పేదల, అటవీ భూములు, ఎర్రచందనం యథేచ్ఛగా దోచు కున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే సామ, దాన, భేద, దండోపాయాలు ఉపయోగించి నోరు మూయించేవారు. అధికారులు కూడా వీరి చేష్టలు చూసీ చూడనట్లు ఉండాల్సిం దే.. ఎదురుతిరిగితే తిప్పలు తప్పవు. పెద్దిరెడ్డి 238 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించా డంటే అటవీ చట్టం ఇతనికి ఎన్ని జీవిత శిక్షలు వేయొచ్చో చెప్పొచ్చు. బీహార్ రాజకీ యం కూడా పెద్దిరెడ్డి రాజకీయం ముందు దిగదుడుపే. గనుల శాఖలో 400 మందికి ప్రైవేటుగా ఉద్యోగాలిచ్చాడంటే ఈ పెద్దిరెడ్డి ఎంతటి ఘనాపాటో అర్థం చేసు కోవచ్చు. పెద్దిరెడ్డి ప్రెస్‌మీట్‌లో తాను తప్పు చేయలేదని ఎప్పుడూ చెప్పుకోలేదు కానీ ఆయనను ఏమీ చేయలేరని మాత్రం పదే పదే చెప్పేవాడు. పెద్దిరెడ్డి పాపాల్లో జగన్ కు భాగముండబట్టే ఇతని అవినీతి సామ్రాజ్యాన్ని జగన్ ఏనాడూ ప్రశ్నించలేదు. చంద్రబాబు పుంగనూరు వెళతానంటే అడుగు పెట్టడానికి వీల్లేదని నిరోధించిన అరాచకవాది అని మండిపడ్డారు. గనులేమో పెద్దిరెడ్డి, అటవీశాఖ పెద్దిరెడ్డి శ్రీమతికి, మద్యం అవినాష్‌రెడ్డికి, ఎర్ర చందనం పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకనాథ్‌రెడ్డికి ఇలా పం చుకుని రాష్ట్రాన్ని కొల్లగొట్టారు. అనేక ఎకరాల అటవీ భూములను కొల్లగొడుతుంటే అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. ఏ చర్యలు తీసుకోలే దు. అటవీశాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చున్నారు. ఇప్పుడైనా రంగం లోకి దిగాలి. విజిలెన్స్ రిపోర్టును ఆధారం చేసుకుని రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేస్తున్నాం. రాక్షస సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న పెద్దిరెడ్డిపై వెంటనే ఫారెస్టు యాక్టు కింద కేసు నమోదు చేయాలి. పెద్దిరెడ్డి కుటుంబం విదేశాల కు పారిపోయే అవకాశముంది. ఆ నలుగురిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి వారి పాస్ పోర్టులు స్వాధీనం చేసుకోవాలి. అటవీ చట్టాల నుంచి తప్పించుకోవడం అంత సులభం కాదు.. నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్నాయి. ఈ దుర్మార్గులకు ఆ సెక్షన్లు ఆపా దించాలి. పెద్దిరెడ్డి వెయ్యి తప్పులు పూర్తయ్యాయి.. దండన తప్పదని స్పష్టం చేశారు. ఆయనపై ఫిర్యాదు చేసిన ప్రతిఒక్కరికీ ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుంది. ఆయన ఇక కోరలు పీకిన పాములాంటివాడు. పుంగనూరు ప్రాంతంలోని రెవెన్యూ, పోలీసు, ఫారెస్టు శాఖల అధికారులు ఆయన తప్పులను వెలికితీయడంలో నిమగ్నమవ్వాలి.. వారిని అరెస్టు చేసి జుడీషియల్ ఎంక్వైరీకి పంపాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రెస్‌లో మాట్లాడుతుంటే పెద్దిరెడ్డి మీద ఫిర్యాదు ఇవ్వడానికి పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ ముందు బాధితులు క్యూ కట్టారు. పెద్దిరెడ్డి కుటుంబ అవినీతిపై వెంటనే ఈడీ, ఐటీ శాఖాధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టాలని కోరారు. పెద్దిరెడ్డి కుటుంబం తమ విలాసాలకు కట్టుకున్న భవంతులపై కూడా విచారణ జరగాలి. తప్పు కుండా విచారణ జరిపించాల్సిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం అసాంఘిక కార్యకలాపాల్లో ఆరితేరిన కుటుంబంగా పేరు తెచ్చుకుంది. గతంలో వీరి చేష్టలు అధికారులను కూడా ఇబ్బంది పెట్టేవి. పదేళ్ల క్రితం స్కూటర్‌పై తిరిగేవాడని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం చెప్పారు. అర్థికంగా ఇంత ఎత్తుకు ఎలా ఎదగగలిగారో ప్రజలకు తెలియజేయాలి. అటవీ భూములను కొల్లగొట్టి ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వీరికి శిక్ష పడాలి. విజిలెన్స్ రిపోర్టు పెద్దిరెడ్డికి వ్యతిరే కంగా రావడం అందరికీ తెలిసిందే. ముఖ్యమంత్రి కలుగజేసుకుని పెద్దిరెడ్డి పాపాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నా. విజిలెన్స్ దొరికిపోయాడు..చట్టం ఇతనిపై ఇనుప పాదం మోపబోతోంది. అందుకే బాధితులు కూడా స్వేచ్ఛగా పార్టీ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు చేసేందుకు వస్తున్నారు. పెద్దిరెడ్డి అక్రమాలను చెబుతున్నారు. ఆయన మా భూములు కొట్టేశారు.. మా ఆస్తులు కొట్టేశారని వస్తున్నారు. ఇలాంటి వారు సభ్య సమాజంలో నివ సించడా నికి వీలులేదని స్పష్టం చేశారు. సంబం ధిత పోలీసుస్టేషన్‌లకు ప్రభుత్వం ద్వారా ఆయన పాపాల చిట్టా పోతుంది. వారిపై కేసులు నమోదు చేసి బాధి తులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

# పేరాబత్తుల గెలుపు... అభివృద్ధికి మలుపు

- మంత్రి గొట్టిపాటి రవి కుమార్
- గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల నామినేషన్ దాఖలు

ఏలూరు (చైతన్యరథం): ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని గెలిపించాలని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఎమ్మెల్సీగా రాజశేఖర్‌ని గెలిపిస్తే గోదావరి జిల్లాల అభివృద్ధికి పట్టం కట్టినట్లే అని అన్నారు. సోమవారం జరిగిన కూటమి అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఏ ఎన్నికలు నిర్వ హించినా కూటమి అభ్యర్థుల విజయం లాంఛనమే అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని మంత్రి తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఉమ్మడి గోదావరి జిల్లాల ఎన్డీఏ కూటమి పార్టీల శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అమెరికాలో చేనేత ఎక్స్‌పోలు

## - మంత్రి సవితతో చికాగో ప్రతినిధులు



అమరావతి (చైతన్యరథం): అమెరికాలోని చికాగోలో జరిగే గ్లోబల్ మిల్లెట్ ప్రదర్శనకు హాజరుకావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితను నిర్వాహకులు ఆహ్వానించారు. మంత్రి ఎస్.సవితను అమెరికా ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, ఇల్లినాయిస్ రాష్ట్రం.. చికాగో నగరంలోని పురుద్యూ యూనివర్శిటీ, జీఎస్‌ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్‌ఏ గ్లోబల్ మిల్లెట్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు.

ఈ మేరకు మంత్రి సవితకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి లా పాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో ఇల్లినాయిస్ ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్‌పోలు నిర్వహిస్తామన్నారు. పురుద్యూ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్‌పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్‌లో శిక్షణ ఇవ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాక్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృష్ణమూర్తి, తిరునగరి జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వైద్యవిద్యని కాటేసిన జగన్నాగు!

- మెడికల్ కాలేజీల నిధులలు మింగేసిన వైనం
- చిత్తుచిత్తుగా ఓడినా మారని చపలచిత్తం..
- అబద్ధాలే పునాదిగా దుష్ట శకుని రాజకీయం
- కూటమి ప్రభుత్వంపై పూటకో అబద్ధం
- రోజుకో కుట్రతో జనంముందుకు జగన్‌రెడ్డి



ప్రతిపక్ష హోదారాని స్థాయిని ప్రజలు కట్టబెట్టినా.. జగన్‌రెడ్డిలో కించిత్తు మార్పు కానరావట్లేదు. వైసీపీ సిద్ధాంతమైన అబద్ధాలనే పదేపదే వల్లిస్తూ.. తన విష పత్రికలో అసత్య కథనాలు వండి వారుస్తూ.. మరింత దిగజారుతోన్న ఘట్టాలకే పదును పెడుతున్నాడు. గడిచిన ఐదేళ్ల అధికార కాలంలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని గాలికొదిలేసి.. విద్యార్థుల వైద్య విద్య కలను కాటేసి.. పదవీచ్యుతుడైన జగన్‌రెడ్డి.. అనునిత్యం కూటమి ప్రభుత్వంపై విషంగక్కుతున్నది –తన అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే!

మీ పిల్లలను ఇంజనీరింగ్, డాక్టర్ ఏదైనా చదివించండి. లక్షల ఫీజులైనా నేనే కడతానని ప్రతిపక్షంలో గొంతుచించుకున్న జగన్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసాడన్నది జగనెరిగిన సత్యం. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలంటూ వగల మాటల పలికిన వైసీపీ అధినేత.. ఆచరణలో ఆయా వర్గాల ప్రతిభపై పగనే చూపాడు. మెడికల్ సీట్లను మార్కెట్‌లో అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకున్నాడు. 17 మెడికల్ కాలేజీలు తెస్తానని ఊరువాడా డప్పుకొట్టి.. ఆర్భాటపు ప్రచారం చేసి.. 12 మెడికల్ కాలేజీలను పునాదులు కూడా దాటించని అసమర్థుడు జగన్. ఐదేళ్లలో ఆపసోపాలు పడి తెచ్చిన ఐదు కాలేజీలూ.. ఇప్పటికీ అసంపూర్ణ నిర్మాణాలుగా వెక్కిరిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లను కన్వీనర్ (మెరిట్) కోటాలో భర్తీచేస్తున్న గత విధానానికి తిలోదకాలిచ్చి.. ఏబీసీ కేటగిరీలుగా విభజించి సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో సీట్లు అమ్ముకున్న ఘనుడు జగన్! తానుచేసిన పాపాలకు ప్రజలు తగిన ప్రాయశ్చిత్తం కల్పించారన్న జ్ఞానాన్ని విస్మరించి.. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గన్న చందాన.. ఆర్నెల్లు తిరక్కుండానే కూటమి ప్రభుత్వంపై కుత్సిత విమర్శలకు దిగజారడం జగన్‌కే సాధ్యం!

## మెడికల్ కాలేజీల నిర్మాణం పేరిట దోపిడీ

మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్‌రెడ్డి చెప్పిన వ్యయం రూ.8,480 కోట్లు. ఇందులో కేంద్రం రూ.975 కోట్లవరకూ ఇచ్చింది. మెడికల్ కాలేజీల నిర్మాణం పేరిట నాబార్డునుంచి రూ.4,948 కోట్లు అప్పులు తెచ్చారు. ఇవికాకుండా కాలేజీల నిర్మాణానికి ఆరోగ్యశ్రీ నిధుల మళ్లింపు అదనం. ఇంతాచేస్తే జగన్‌రెడ్డి సర్కారు పూర్తిచేసిన పనులు అంతంత మాత్రం. కేవలం రూ.2,125 కోట్ల విలువైన పనులు చేసి చేతులు దులుపుకున్న జగన్‌రెడ్డి.. కాంట్రాక్టర్లకు రూ.1,451 కోట్లు మాత్రమే చెల్లించి రూ.674 కోట్ల బిల్లులు బకాయిలు పెట్టాడన్నది అసలు నిజం. అంటే... ఐదేళ్లలో 25శాతం పనులు కూడా చేయక పోగా.. కాంట్రాక్టర్లకు 16శాతం బిల్లులే చెల్లించాడన్న మాట. ఇదిచాలు –వైద్య విద్యపట్ల జగన్‌రెడ్డి చూపిన శ్రద్ధ.. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిన వైనం అర్థం చేసుకోవడానికి.

కాలేజీల నిర్మాణం పేరిట చేసిన అప్పులు, కేంద్రం ఇచ్చిన నిధులు, కాంట్రాక్టర్లకు పెట్టిన బకాయిలకు సంబంధించిన డబ్బులు మొత్తం రూ.6వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. కాంట్రాక్టర్లకు డబ్బులు ఎగ్గొట్టి మెడికల్ కాలేజీల పేరిట రూ.6వేల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి.. మొన్నటి ప్రెస్‌మీట్‌లో ఈ రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు తెచ్చి సంపద సృష్టించినట్టు తనపైతానే అతిశయపు పొగడ్తలు కురిపించుకోవడం.. కూటమి ప్రభుత్వం వైద్య వైద్యను ప్రయివేట్‌పరం చస్తోందని మాట్లాడటం –జగర్‌రెడ్డి చేస్తోన్న సరిదిద్దుకోలేని తప్పులు. జగన్ ప్రభుత్వం చేసిన చేసిన అప్పులు, ఆర్థిక విధ్వంస పాపం కూటమి ప్రభుత్వానికి శాపంగా పరిణమించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తిచేసి వీలైనంత త్వరగా అడ్మిషన్లకు అనుమతి పొందాలన్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను చెడగొట్టడానికి జగన్‌రెడ్డి విషప్రచారానికి ఒడిగట్టడం దారుణం.. క్షమించరాని నేరం! జగన్‌రెడ్డి కాంట్రాక్టర్లకు పెట్టిన బకాయిలలో రూ.395 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించి పనులను ముందుకు నడిపిస్తుంది. ఈ విషయాలకు వక్రీకరించి.. జగన్‌రెడ్డి సాగిస్తోన్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్ముతారనుకోవడం అతని మూర్ఖత్వం.

## బడుగుల వైద్య విద్య కల చిదిమేశాడు

2019నాటికే అందుబాటులో ఉన్న మెడికల్ కాలేజీల పీజీ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన రూ.700 కోట్ల నిధులనూ కొత్త కాలేజీల నిర్మాణానికి మళ్లించిన జగన్‌రెడ్డి –ఎంబీబీఎస్ విద్యార్థులకు అన్యాయం జరుగుతోందంటూ మొసలి కన్నీరు మొదలుపెట్టాడు. పీజీ సీట్ల కోసం కేటాయించిన నిధులను వాటికోసమే వాడకపోతే.. ఆ సీట్లు రద్దయిపోతాయన్న ఇంగితాన్ని విస్మరించి.. జగన్ అడ్డదిడ్డంగా ముందుకెళ్లింది వాస్తవం కాదా? పీజీ సీట్లు రాకున్నా పర్లేదు... ఎంబీబీఎస్ సీట్లు చాలనుకున్నాడో.. లేక 30 ఏళ్లు అధికారంలో ఉంటామన్న అహంభావంతో చెత్త నిర్ణయాలకు ఒడిగట్టాడో జగనే సమాధానం చెప్పాలి.

## ఇదీ వాస్తవం:

2023–24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగురాళ్ల, మచిలీపట్నం మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు అయిష్టంగానే అంగీకరించిన జాతీయ వైద్య మండలి.. ఆ తర్వాత పాడేరు, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల్లో కళాశాలల నిర్మాణాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో భవన నిర్మాణాలే పూర్తికాకపోవడం, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం, వైద్య సిబ్బంది నియామకాలపై దృష్టి పెట్టకపోవడంవంటి కారణాలతో అడ్మిషన్లకు నిరాకరించింది.

ఈక్రమంలో పులివెందుల,పాడేరులో చెరో 50సీట్ల భర్తీకి ఆమోదం తెలుపుతామని.. అయితే ఇందు కు ఏపీ ప్రభుత్వం అండర్ టేకింగ్ ఇవ్వాలని ఎన్‌ఎంసీ స్పష్టం చేసింది. పాడేరు కళాశాల నిర్మాణానికి కేంద్రం మొత్తం ఖర్చు భరిస్తున్నందున.. 50 సీట్లలో అడ్మిషన్లకు అనుమతిచ్చింది. పులివెందులలో నిర్మాణాలు పూర్తికానందున అండర్ టేకింగ్ ఇచ్చే పరిస్థితి లేకపోయింది. మిగిలిన ఏడు కాలేజీలు పార్వతీపురం, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పిడుగురాళ్లలో పనులు కనీసం పునాదులు కూడా దాటలేదు. ఈ వాస్తవాలను తన విషపు రాతలు, అబద్ధపు ప్రచారాలతో కప్పిపుచ్చే ప్రయత్నాలు చేయడం జగన్‌రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిలువెత్తు నిదర్శనం.

## వైద్య విద్యకు పట్టంగట్టిన ఎన్టీఆర్, చంద్రబాబు

అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడకు హెల్త్ యూనివర్సిటీ తెచ్చారు. అలాగే అమెరికానుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావును స్వదేశానికి రప్పించి హైదరాబాద్ నిమ్స్‌కు డైరెక్టర్‌ను చేసి ఆస్పత్రిని తీర్చిదిద్దారు. జిల్లాకో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది చంద్రబాబు. ప్రభుత్వ, ప్రయివేట్ కలిపి 22 మెడికల్ కాలేజీలతోపాటు కేంద్రంతో మాట్లాడి మంగళిగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రన్నదే. 2015లో కేంద్రం నుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చి మంగళగిరిలో 207 ఎకరాల భూమి కేటాయించారు. చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చిన ఎయిమ్స్‌కు కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి రోగులు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. కానీ జగన్‌రెడ్డి అదే ఎయిమ్స్‌కు గుక్కెడు నీరివ్వకపోగా, ఆస్పత్రి రహదారి నిర్మాణం పూర్తికాకుండా ఆటంకాలు సృష్టించాడు. ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరమంటూ దుష్ప్రచారానికి దిగాడు. జగన్ రాజకీయ నైజాన్ని ఒకసారి రుచి చూసిన ప్రజలు.. తన మాటలను మళ్లీ విశ్వసిస్తారనుకోవడం అవివేకం. ఐదేళ్లకాలంలో రాష్ట్రాన్ని విధ్వంసానికి గురి చేసిన జగన్‌రెడ్డి.. మరోసారి తన అబద్ధాలు, కట్టుకథలను ప్రజలు నమ్ముతారనుకోవడం మూర్ఖత్వం!

### వైద్య కళాశాలల కోసం వైసీపీ సర్కారు చేసిన ఖర్చు (కోట్లలో)

| కాలేజీ | నిర్మాణ వ్యయం | నాబార్డు రుణం | చేసిన పనులు | పెండింగ్ బకాయిలు |
|---|---|---|---|---|
| విజయనగరం | 500 | 500 | 169 | 63 |
| మార్కాపురం | 475 | 275 | 75 | 28 |
| మదనపల్లి | 475 | 275 | 71 | 41 |
| పులివెందుల | 500 | 275 | 371 | 79 |
| ఆదోని | 475 | 500 | 71 | 24 |
| నర్సీపట్నం | 500 | 375 | 27 | 15 |
| అమలాపురం | 475 | 475 | 109 | 50 |
| పాలకొల్లు | 475 | 275 | 70 | 70 |
| బాపట్ల | 505 | 297 | 69 | 49 |
| పెనుగొండ | 475 | 275 | 54 | 25 |
| పార్వతీపురం | 600 | 150 | (టెండర్ల దగ్గరే ఆగింది) | |
| **కేంద్ర నిధులతో నిర్మిస్తున్న కాలేజీలు** | | | | |
| పాడేరు | 500 | 325 | 156 | 39 |
| మచిలీపట్నం | 550 | 325 | 248 | 40 |
| పిడుగురాళ్ల | 500 | 325 | 217 | 39 |
| **కేంద్ర ప్రత్యేక సహకారం, ఆరోగ్యశ్రీ నిధులు** | | | | |
| రాజమండ్రి | 475 | 80 | 156 | 25 |
| ఏలూరు | 525 | 199 | 248 | 34 |
| నంద్యాల | 475 | 82 | 118 | 28 |
| మొత్తం | 8,480 | 4,948 | 2,125 | 674 |





# బొబ్బిలి ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**◆పలు కార్యక్రమాలకు హాజరు**



విజయనగరం, (చైతన్యరథం) :విజయనగరం జిల్లా బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన సోమవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన జరిపారు, ముందుగా బొబ్బిలి పట్టణంలో రాజా కాలేజ్ గ్రౌండ్‌లో బొబ్బిలి క్రికెట్ ప్రీమియర్ లీగ్-2 ప్రారంభోత్సవంలో స్పీకర్ చింతకాయ అయ్యన్న పాత్రుడు పాల్గొన్నారు, బొబ్బిలి టౌన లో పెంట గ్రామం లో బేతనపల్లి రమణనూతన గృహప్రవేశ ఆహ్వానానికి హాజరయ్యారు. రామభద్రపురం మండలంలోని కొండ కెంగువ గ్రామం లో జరిగిన దేవుడు బాబు యాత్ర లో పాల్గొన్నారు. యాత్ర సందర్భంగా కొండ కెంగువ గ్రామం లో యువత ఆధ్వర్యం లో జరిగిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కొండ కెంగువ గ్రామంలో కంచుపల్లి అప్పారావు ను పరామర్శించారు. బొబ్బిలి టౌన్ లో తారక రామ కాలనీలో నూతన రామాలయం ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. సాహితీ గ్రీన్ సిటీ వద్ద మాసబత్తుల శశి భూషణ్ రావు నూతన గృహప్రవేశ ఆహ్వానానికి హాజరయ్యారు. పార్వతీపురంలో గుచ్చిమి గ్రామానికి చెందిన మద్రాపు ధనుంజయ నాయుడు కుమార్తెకు జరిగిన వివాహానికి కూడా హాజరయ్యారు. బొబ్బిలి మండలం ముత్తయ్య వలస గ్రామంలో పిల్ల చంద్రమౌళి ఇంటిలో జరిగిన వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బొద్దల చిన్నసూర్యనాయణ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకొని వారిని పరామర్శించారు. మెంటాడ మండలం , ఇప్పలవలస గ్రామంలో సర్పంచ్ గెద్ద పైడిరాజు మనమరాలు ఫంక్షన్ ఇప్పలవలస గ్రామంలో జరిగింది దీనితో పాటు జరిగిన మరో ఐదు కార్యక్రమాల్లో విసుగు విలామం లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెలే లలితకుమారి

**◆సమస్యల ఏకరువుపై సానుకూల స్పందన**

శృంగవరపుకోట, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళారు.అందులో భాగంగా కొత్తవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు, ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అదనపు తరగతుల నిర్మాణం కోసం నిధులు మంజూరు ముఖ్యమంత్రి సహాయ నిధులు కేటాయించవలసిందిగా కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి వేడుకలకు మంత్రులను ఆహ్వానించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

అమరావతి (చైతన్యరథం) : ప్రతీ ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న మహా శివరాత్రి వేడుకలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు ఆహ్వానం అందింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఏపీ సచివాలయంలోని బ్లాక్-1లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడులను కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోనే అత్యంత అట్టహాసంగా నిర్వహించనున్న ఈ వేడుకలకు కుటుంబ సమేతంగా హాజరుకావాలని సుధీర్ రెడ్డి ఇరువురు మంత్రులను కోరారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**◆ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం**

**◆పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్**

**◆ఆర్యవైశ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: మంత్రి మండిపల్లి**



రాయచోటి (చైతన్యరథం): ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రులు టిజి భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాయచోటి పట్టణంలోని గాంధీబజార్‌లో వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దేవాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి టీజీ భరత్ పిలవగానే రాయచోటి పట్టణానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నానన్నారు.

గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్యవైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

# కోళ్ల మృత్యువాత ఘటనలో ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు

**◆మంత్రి కందుల దుర్గేష్ భరోసా**

నిడదవోలు (చైతన్యరథం) : నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృత్యువాత పడ్డాయన్న ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతితో పాటు స్థానిక ఎంపీడీవో సి.హెచ్ వెంకట రమణ, ఎమ్మార్వో అచ్యుత కుమారిలతో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన 10వేల కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని



పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నానని భరోసానిచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. దయచేసి కొన్నళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. కానూరు అగ్రహారం గ్రామానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రత్యేకించి ఫౌల్ట్రీ నిర్వాహకులు ఈ అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు. కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి భరోసానిచ్చారు.





# ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు

**◆11న పరిశీలన, 13న ఉపసంహరణ**

**◆మొత్తం 49 అభ్యర్థులు**

**72 నామినేషన్ పత్రాలు దాఖలు**

ఏలూరు (చైతన్యరథం): తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల ఘట్టం సోమవారం ముగిసింది ఆఖరి రోజు 29 మంది అభ్యర్థులకు చెందిన 48 నామినేషన్లు దాఖలయ్యాయి. సంబంధిత అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో అభ్యర్థుల చేత రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ఈనెల 3వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. సోమవారం తాజాగా 29 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఆఖరి రోజు దాఖలైన 48 నామినేషన్లతో కలిపి ఇప్పటి వరకు 49 మంది అభ్యర్థులకు చెందిన 72 నామినేషన్లు దాఖలయ్యాయి.

నామినేషన్ల పరిశీలన ప్రక్రియ 11న, ఉప సంహరణ 13న ఉంటుంది. పరిశీలన, ఉపసంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తేలుతుంది. దాని తర్వాత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలు కొనసాగుతాయి. ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నామినేషన్ల గడువు ముగిసే వరకు మొత్తం ప్రక్రియను ఆర్వో ఆదేశాల మేరకు ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు పర్యవేక్షించారు. ఎన్నికల సెల్ అధికారులు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేశారు. అభ్యర్థులకు పూర్తి సహాయ, సహకారాలు అందజేశారు.

తెలుగుదేశం తరఫున పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.



# పేదలకు భరోసా.. సీఎంఆర్ఎఫ్

**◆మంత్రి నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దుచేసి పేదలకు వైద్యాన్ని దూరం చేయగా నేడు చంద్రబాబు మానవత్వంతో మళ్లీ పునరుద్ధరించి ఆదుకుంటున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లోని కార్యాలయంలో నియోజకవర్గంలోని పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూటమి నాయకులు చేతుల మీదగా సోమవారం అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం పొందిన వారికి మంత్రి రామానాయుడు అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కోసం దరఖాస్తులు ఇస్తే కాలవలు, మురుగుబోదుల వెంబడి కనిపించేవని, నేడు దరఖాస్తు ఇస్తే చాలు పిలిచి కూటమి ప్రభుత్వం సాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు. ఒక్కసారి ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను రాజకీయాల నుంచి పూర్తిగా తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు, పాలవలస తులసిరావు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, బొప్పన హరికిషోర్, ఆరిమిల్లి చిన్ని తదితరులు పాల్గొన్నారు.







**కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్**

# భారీ ర్యాలీ నడుమ తరలిన ప్రముఖులు

కాకినాడ (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం సోమవారం ఏలూరులో నామినేషన్ వేయడానికి సోమవారం కాకినాడ నుండి భారీ ర్యాలీ నడుమ బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీలో కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖరం అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు.

**రావులపాలెంలో ఘన స్వాగతం**

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి రావులపాలెంలో కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీయే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి ఏలూరు వెళ్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌కు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివి గణేష్ కుమార్, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,వాసిరెడ్డి రాంబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీగా కొత్తపేట నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, కరుటూరి నరసింహారావు, పాలూరి సత్యానందం,గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు,కేతా శ్రీను,కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు బాబీ,తోట స్వామి, అంబటి కిషోర్,అయినవిల్లి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రుడా చైర్మన్ ఆధ్వర్యంలో..**

రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం పార్టీ ఆఫీస్ నుంచి ఏలూరు బయలుదేరి వెళ్లారు.

**ఉంగుటూరు నియోజకవర్గం నుండి..**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఏలూరు కలెక్టరేట్లో నామినేషన్ దాఖలు చేస్తున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో భారీ ర్యాలిగా బయలుదేరి వెళ్లారు.

**ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల ఆధ్వర్యంలో..**

ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీఎత్తున పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు.

**రంపచోడవరం నియోజకవర్గం నుండి..**

పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్‌కి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో కూటమి పార్టీల శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి.

**ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయం నుండి**

ఏలూరు జిల్లా టీడీపీ కార్యాలయం నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ఊరేగింపుతో ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్, ఎన్డీయే కూటమి పార్టీల పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పిలుపు
- పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటికి వేయాలి: మండలి వెంకట్రామ్
- ఎమ్మెల్సీ అభ్యర్థి రాజాను అఖండ మెజారిటీతో గెలిపిద్దాం: కనపర్తి శ్రీనివాసరావు

మోపిదేవి (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నాయకులకు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గెలుపు కోసం సోమవారం మోపిదేవిలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ వైసీపీ దోపిడీ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు వేల కోట్లు గడించారన్నారు. అవినీతిమయ వైసీపీ పరిపాలనకు చరమగీతం పాడిన రాష్ట్ర ప్రజలు కూటమికి ఘన విజయాన్ని అందించారన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో పని చేసిన విధంగా అదే స్ఫూర్తితో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మరోసారి బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఉగాది తరువాత మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చేస్తున్న కృషిని పట్టభద్రులకు వివరించాలని కోరారు.



గ్రామాల్లో అంతర్గత రహదారులను విస్తృత స్థాయిలో సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి నీటి సంఘాలను ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. వ్యవసాయానికి విశేష ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పంట కాలువలు, మురుగు కాలువలు బాగుచేయించడంతో పాటు, రైతులు పండించిన ధాన్యానికి కేవలం 24 గంటల్లోనే సొమ్ము చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.

నిరుపేదలకు ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ ఒకేసారి రూ.నాలుగు వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రతిఒక్కరూ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజేంద్రప్రసాదుకు వేసేలా గ్రామాలు, మండల కేంద్రాల్లో కూటమి నాయకులు ప్రతి ఓటరును ఒకటికి నాలుగుసార్లు కలసి ఓట్లు అభ్యర్థించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపు కోసం కూటమి నాయకులు శ్రమించాలని కోరారు.

టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా కృషి చేయాలని కోరారు. ప్రతి 30 మంది ఓటర్లకు ఒకరు చొప్పున కేటాయింపబడే కూటమి నాయకులు, కార్యకర్తలు తమ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చి కూటమి అధినేతల ఆకాంక్షలు నెరవేర్చాలని, తద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా అఖండ మెజారిటీతో గెలిచేందుకు సహకరించాలని కోరారు.

ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ కూటమిలో ఉన్న ప్రతి నాయకుడు, కార్యకర్త ఇది నా బాధ్యత అని భావించి శ్రమించాలని కోరారు. కూటమి సీట్ల సర్దుబాటులో తన సీటు త్యాగం చేసి నాదెండ్ల మనోహర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సీనియర్ నాయకులు ఆలపాటి రాజాను ఎమ్మెల్సీగా అదే స్థాయిలో గెలిపించడం కూటమి నాయకుల బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.

కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, సనకా ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు, ఎంపీటీసీ దిడ్ల రాణి, తెలుగు మహిళ నాయకురాలు దివి యుగంధరి, నీటి సంఘాల అధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు, వేములపల్లి పిచ్చేశ్వరరావు, మత్తి నాగమల్లేశ్వరరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు మెరకనపల్లి నరేష్, నాగాయలంక మండల అధ్యక్షులు, తెలుగు యువత మేడికొండ విజయ్, కూటమి నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, దొప్పలపూడి జగదీష్, ఆకుల వెంకట్రామయ్య, ఉప్పాల ఏసు, సిద్ధినేని అశోక్ నాయుడు, బాదర్ల లోలాక్షు నాయుడు, కామిశెట్టి శ్రీనివాసరావు, కోసూరు రామాంజనేయులు, చందన రంగారావు, మత్తి వంశీ, యక్కటి కృష్ణార్జునరావు, బొందలపాటి వరప్రసాద్, డోకిపర్తి బాల కోటేశ్వరరావు, కూరేటి రాఘవ, యర్రంశెట్టి సునీల్, మెరకనపల్లి సుబ్బారావు, అద్దంకి శ్రీనివాసరావు, సోమిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎల్‌సి ఎన్నికలపై మాజీ మంత్రి దేవినేని ఉమా సమీక్ష

మంగళగిరి (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా సోమవారం పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెదకాకాని మండల టీడీపీ నాయకులతో మాజీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఉగ్రవాద చర్యే

- ఆంధ్రప్రదేశ్ అర్చక జేఏసీ ఖండన

గుంటూరు (చైతన్యరథం): చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం అర్చక స్వామి రంగరాజన్‌పై ఇటీవల దాడి చేసిన 'రామరాజ్యం' నాయకుడు వీరరాఘవరెడ్డి చర్యలు ఉగ్రవాదాన్ని తలపిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఐక్యవేదిక (అర్చక జేఏసి) నాయకులు మండిపడ్డారు. సోమవారం గుంటూరులో జరిగిన అర్చక జేఏసీ సమావేశంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంఠం నందీశ్వర్ మాట్లాడుతూ రామరాజ్యం పేరుతో ఒక దళాన్ని ఏర్పరచుకొని శ్రీరాముని పేరుని అప్రతిష్టపాలు చేస్తున్నారన్నారు. ధార్మిక వాదులు, అర్చకులు, పురోహితులపై దాడి హేయమైన చర్య అని ఆయన అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ న్యాయ వ్యవస్థను సైతం కించపరిచేలా నిందిస్తూ, ఆలయ అర్చకులు రంగరాజన్‌ని హింసించి వీడియోలు చేసి సోషల్ మీడియాలో హల్చల్ చేయటం ముమ్మాటికి ఉగ్రవాదాన్నే తలపిస్తోందన్నారు. వీరరాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు, అతని అనుచర గణాన్ని కూడా అరెస్టు చేసి, కఠిన శిక్షలు అమలుపరచి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. సమావేశంలో జేఏసీ నాయకులు యనమండ్ర సత్యసీతారామశర్మ, ఎం.ఏ.శేషాచార్యులు, జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి, కొత్తలంక మురళీకృష్ణ, ఖండవల్లి కిరణ్‌కుమార్, ఏ. అక్షయలింగ శర్మ, జి.లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని ఆదరించండి

- పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అభ్యర్థన



పెడన (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరు మీ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. సోమవారం పెడన మండలం నడుపూరు గ్రామంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ, ప్రతి ఓటర్‌కి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు.

## కోటప్పకొండ తిరునాళ్లకు జోరుగా ఏర్పాట్లు

ననసరావుపేట (చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లకు దేవాదాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా సుందరీకరణ, వసతుల కల్పనకు చర్యలు చేపట్టింది. భక్తులకు వసతులు కల్పించేందుకు రూ.కోటి నిధులు వ్యయం చేస్తున్నారు. వీటిలో భక్తులకు మరుగుదొడ్లు, తాగునీరు అవసరాలు తీర్చేందుకు పనులు చేస్తున్నారు. కోటప్పకొండ స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన శివ కుటుంబం విగ్రహానికి రంగులద్దే పనులు కొనసాగుతున్నాయి. రూ.40లక్షలతో మహిళలు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు శాశ్వత ప్రాతిపదికన చేస్తున్న నిర్మాణాలు పూర్తి చేశారు. దివీస్ ల్యాబ్స్ అందజేసిన వాటర్ ప్లాంట్లను భక్తులకు అందుబాటులోకి తెచ్చారు.



## పేదలకు ఇళ్ల స్థలాల కసరత్తు.. అనర్హుల ఏరివేతకు చర్యలు

వినుకొండ (చైతన్యరథం): అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ పరిధిలో 2 సెంట్లు చొప్పున మంజూరు చేసి గృహ నిర్మాణానికి రుణ పరిమితిని పెంచేందుకు కూటమి సర్కారు సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే మరో వైపు గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల మంజూరులో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని, అనర్హులకు లబ్ది చేకూర్చారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. అనర్హుల ఏరివేత దిశగా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించింది. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు జరగనున్నాయి. ఆ దిశగా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో స్థలాలు పొందిన వారి వివరాలను అధికారుల బృందం గ్రామాల వారీగా పరిశీలన చేయనుంది. ఆదాయ పన్ను చెల్లింపుదారులు, సొంతంగా నాలుగు చక్రాల వాహనం ఉన్నా. గతంలో ప్రభుత్వ స్థలం పొందినా, గృహ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రుణం మంజూరైన వారిని అనర్హులుగా పరిగణిస్తారు. పరిశీలన నివేదిక ఆధారంగా గత కేటాయింపు రద్దుపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారు.

# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## ◆అధికారులకు మంత్రి మండిపల్లి సూచన



చిన్నమండెం, (చైతన్యరథం): అధికారులు ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు బాధితుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. రామాపురం మండలం, బండపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన టీడీపీ జెండాను సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో నిర్మించే సిమెంట్ రోడ్లు నాణ్యతగా చేపట్టాలని మండిపల్లి ఆదేశించారు. బండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఎక్కడైనా నాణ్యత లోపం ఉన్నట్లయితే సహించేది లేదన్నారు.

# శ్రీవారి సన్నిధిలో మంత్రి నారాయణ దంపతులు



## ◆ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం

తిరుమల, (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు మంత్రి నారాయణ రమాదేవి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు మంత్రి నారాయణ దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆ దేవదేవుని కోరుకున్నానని మంత్రి నారాయణ చెప్పారు.

# బండలాగుడు పోటీలు ప్రారంభం

## ◆గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): మండలంలోని గడికోట పంచాయతీ, విట్టాముసురు పల్లె గ్రామంలో శ్రీశ్రీ పోలేరమ్మ అంకాలమ్మ తిరునాళ్ళ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకి గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య,



మందగిరి రంగస్వామి, తుమ్మలపల్లె వెంకటేశ్వర్లు, సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆసరా సీఎం సహాయ నిధి

## ◆కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. పలు ప్రైవేటు హాస్పిటల్స్ లో చికిత్స పొందిన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 8 మంది లబ్దిదారులకు విడుదలయిన 13,81,500/- చెక్కులు ఎమ్మెల్యే సంబంధిత కుటుంబాలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, వారి బంధువులు, నాయకులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే కోటంరెడ్డి దంపతులు



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా నేటి ఉదయం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన తల్లి కోరిక మేరకు 1989వ సంవత్సరంలో ఇదే రోజున పెళ్లి వస్త్రాలతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నామని, మళ్ళీ 36 సంవత్సరాల తరువాత పెళ్లి రోజున శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో 36 సంవత్సరాల వైవాహిక జీవితం ఎంతో సంతోషంగా సాగిందన్నారు. ఒక మంచి జీవితాన్ని ప్రసాదించిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ముక్కోటి దేవతల కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.



# ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై త్వరగా నిర్ణయం తీసుకోండి

## ◆కేంద్రమంత్రిని కోరిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసేలా త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ను కోరాను. సోమవారం ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఈ సందర్భంగా హాస్పిటల్ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. స్థల పరిశీలనకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. త్వరితగతిన నిర్ణయం తీసుకుని హాస్పిటల్ ఏర్పాటు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### ఆంధ్రప్రదేశ్‌లో అటవీ విస్తీర్ణం ఎంతమేర పెరిగింది.?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశవ్యాప్తంగా అటవీ విస్తీర్ణం పెరుగుదలపై ఎంపీ వేమిరెడ్డి లోక్‌సభలో పలు ప్రశ్నలు వేశారు. డిసెంబర్, 2024లో విడుదలైన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2023 ప్రకారం, 2021 నుంచి దేశంలోని అడవులు, చెట్ల విస్తీర్ణం 1445.5 చదరపు కి.మీ మేర పెరిగిందనేది వాస్తవమేనా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లోని జిల్లాల వారీగా పెరుగుదల వివరాలు కోరారు. దేశంలోని పశ్చిమ, తూర్పు కనుమల్లో అటవీ విస్తీర్ణం తగ్గుముఖం పట్టిందనేది నిజమేనా అని ఆరా తీశారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 రిపోర్టు ప్రకారం 2021తో పోలిస్తే విజయనగరం జిల్లాలో అత్యధికంగా 35.35 శాతం, నెల్లూరు జిల్లాలో 17.77శాతం, కోనసీమ జిల్లాలో 10.68 శాతం పెరుగుదల ఉందన్నారు.

# నీతివంతమైన పాలనే మా సీఎం లక్ష్యం

## ◆నీతి మాలిన రాజకీయలొద్దు

## ◆కాకాణి పటాలానికి ఎమ్మెల్యే పాశం హితవు

గూడూరు, (చైతన్యరథం): ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు టీడీపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మీడియా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గెలిచినా ఓడినా లోకల్ లోనే ఉంటా ప్రజల్లోనే ఉంటా బయపడి పారిపోయే రకం కాదు మాట్లాడేముందు ఎవరేంటో తెలుసుకుని మాట్లాడాలన్నారు. ప్రజలకు న్యాయమైన నీతివంతమైన పాలన చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం. మేము ప్రజలకోసం రోడ్డెక్కిన ప్రజా నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసిన అక్రమకేసులు పెట్టింది మీ ప్రభుత్వం హయం కాదా అని అడిగారు. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాలు తీసుకుని ప్రజల్లోకి రండి మేము వస్తాం న్యాయం కోసం పనిచేద్దాం అని అన్నారు.

# ఫ్లై ఓవర్ సమస్య పరిష్కారానికి కృషి

◆ఊరికిచ్చిన మాట కోసం..

◆హస్తినకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): డి.హీరేహాల్ ఊరికిచ్చిన మాట నిలుపుకోడానికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఢిల్లీ పెద్దల తలుపు తట్టారు. తనకున్న పరిచయాలతో గ్రామ సమస్యకు ఓ చక్కటి పరిష్కార మార్గం చూపడానికి ప్రయత్నిస్తున్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగళ్లి రాజులతో కలసి సోమవారం ఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆయన వెంటనే స్పందిస్తూ... బెంగళూరు రీజినల్ ఆఫీస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడారని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా సంబంధిత ఫ్లైఓవర్ నిర్మాణం డిజైనింగ్‌లో అవసరమైన మార్పులు చేస్తూ సవరణ నివేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా సమస్యను ఆయన ఎంతో ఆసక్తిగా వినడంతో పాటు వెను వెంటనే చర్యలకు ఆదేశించడం పట్ల ఛైర్మన్‌కు కాలవ కృతజ్ఞతలు తెలియచేశారు.

**ఇదీ నేపథ్యం..**

డి.హీరేహాల్ మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి అంశంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బళ్ళారి- బెంగళూరు ప్రధాన నగరాలను కలిపే ఈ మార్గమధ్యలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నారు. సిమెంట్ పిల్లర్స్‌తో ఫ్లైఓవర్‌లా కాకుండా మట్టితో నిర్మించడం వల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఒకే గ్రామంలో స్థానికులను వేరుచేసినట్లు అవుతుందని, గ్రామానికి కూడా మంచిది కాదంటూ విచారం వ్యక్తపరుస్తూ వస్తున్నారు. ఈ వివాదంపై గతంలో పలుమార్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. స్థానిక అధికారులు సర్దిచెపుతూ అప్పటికప్పుడు ఆందోళన విరమింప చేస్తూ వచ్చారు. అయితే శాశ్వత పరిష్కారం మాత్రం లభించలేదు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి బలపరుస్తున్న టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సమస్యను ఆ నియోజకవర్గ శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానికులు మూకుమ్మడిగా మట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించారు. సిమెంట్ పిల్లర్లతో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు తమ స్థాయిలో నిర్ణయం తీసుకోలేమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు తెలియచేశారు. ఢిల్లీలో అత్యున్నతస్థాయి అధికారులు సవరణ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమస్యను ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళతామని సభకు ఆనాడు కాలవ హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీయే కూటమి బలపరుస్తున్న పార్టీనే అధికారంలో ఉన్నందున గ్రామస్థుల కల నెరవేరవచ్చని ఆశాభావం వ్యక్తపరిచారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే ఢిల్లీ వెళ్లడంతో పాటు సానుకూల నిర్ణయం వస్తుందని, త్వరలో తమ ఆశయం ఫలించవచ్చని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

◆మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు స్పష్టీకరణ

మడకశిర (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. దీనిలో భాగంగా మడకశిర ఎమ్మార్వో కార్యాలయం వద్ద సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్, అధికార యంత్రాంగం హాజరైంది. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ప్రజలు పెద్దఎత్తున వచ్చి తమ సమస్యలపై అధికారులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకి వినతిపత్రాలు సమర్పించారు. కొన్ని సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు అప్పగించి, వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికను నిర్వహించి, తమ సమస్యలకు పరిష్కారం చూపడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పిటిసి, సభ్యులు, అన్ని మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

**గోకులంను ప్రారంభించిన ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి**

అమరాపురం మండలం హేమావతి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీటిబోరు, గోకులం షెడ్డును మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు.

# నోరు అదుపులో పెట్టుకోండి

◆ప్రకాష్‌రెడ్డి, మాధవ్‌కు ఎమ్మెల్యే సునీత హెచ్చరిక

◆గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెడతారా..?



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని తాము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి ఖబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుములపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా

◆ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ

◆ రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పుట్టపర్తి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయానికి కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, అందులో భాగంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు . కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ కార్యక్రమంతో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి రూరల్ మండలాలకు సుమారు 40 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని వీటి విలువ సుమారు 1.72 కోట్లు అని తెలిపారు. ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి రైతుల నుంచి సర్వీస్‌కు రూ. 10,600 మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏఈ కార్యాలయం భవనాన్ని 23 లక్షలతో నిర్మించామని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈఈ శివరాముడు, ఏఈలు వెంకటేష్ నాయక్, చంద్ర నాయక్, శ్రీనివాసులు, టీడీపీ మండల నాయకులు, కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ మల్లిరెడ్డి, విజయ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, బంగారు కృష్ణమూర్తి, వల్లపు సోమశేఖర్, బైరాపురం సర్పంచ్ రవి, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి, మరవకుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గ్రంథాలయ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ**

కొత్తచెరువులో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం 2025 క్యాలండర్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆవిష్కరించారు.

# కూటమి పాలనలోనే ప్రజలకు మేలు

◆కర్నూలు టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి స్పష్టీకరణ

కర్నూలు (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతోందని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రం మొత్తాన్ని అస్తవ్యస్తంగా మార్చివేసి, ఆర్థికంగా దివాళా తీయించి అభివృద్ధి అంటే రాష్ట్ర ప్రజలకు తెలియకుండా చేశారని విమర్శించారు. జగన్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని సరిదిద్దుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నారని తెలిపారు. అయితే వై.సి.పి. వారు మాత్రం రైతులు, విద్యార్థులకు అన్యాయం జరిగిందంటూ రోడ్లపైకి పంపించి పొర్లుదండాలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారనీ, దీనిని చూసి ప్రజలు జగన్‌ను ఈసడించుకుంటున్నారని అన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనుకబడిన కర్నూలు జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు వంటి ప్రాంతాలను అభివృద్ధివైపు తీసుకొని వెళ్లేందుకు షోలార్ విద్యుత్, పత్తికొండలో జ్యూష్ ఫ్యాక్టరీ, ఆర్.డి.యస్. రైట్ కెనాల్, వేదవతి వంటి వాటి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, ఆదోని పార్టీ నాయకులు కె. ఉమాపతినాయుడు, పత్తికొండ జె.పుల్లయ్య, బెత క్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి వద్దు.. చదువుపై దృష్టిపెట్టండి

- ◆పరీక్షలే సర్వస్వం కాదు..
- ◆విద్యార్థులకు మోదీ ఉద్బోధ
- ◆8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన పీఎం



న్యూఢిల్లీ: పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఎప్పుడూ ఒక పెద్ద హాల్లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.

"బయటి నుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడం పైనే దృష్టిపెట్టాలి" అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

"ప్రతి విద్యార్థికి భిన్నమైన ప్రతిభ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి" అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దానిని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు.

### సమయపాలన ముఖ్యం

" సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్టు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి" అని సలహా ఇచ్చారు. "స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండి" అని అన్నారు.

### హిందీ బాగా నేర్చుకున్నావు:మోదీ

కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. "నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా" అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు.





# రక్షణ రంగంలో దూసుకెళ్తున్న భారత్

- ◆ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టీకరణ
- ◆అలరించిన ఏరో ఇండియా 2025 షో

బెంగళూరు: బెంగళూరులోని యలహంక వైమానిక కేంద్రంలో ఏరో ఇండియా 2025 షో సోమవారం ప్రారంభమైంది. ఇది 14వ తేదీ వరకు కొనసాగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ "భారత్‌లో మహాకుంభ్ జరుగుతోంది. ఏరో ఇండియా రూపంలో మరో మహాకుంభ్ ఇక్కడ మొదలైంది. ప్రయాగ్‌రాజ్‌లోది ఆత్మపరిశీలనకు. బెంగళూరులోది సృజనాత్మకత, పరిశీలన కోసం. అక్కడిది అంతర్గత సమైక్యత కోసమైతే.. ఇక్కడిది బాహ్యభద్రత కోసం. ఏరో ఇండియా మహాకుంభ్ భారత్ శక్తి కనిపిస్తుంది. వికాస్ భీ.. విరాసత్ భీ అన్న మోదీ నినాదానికి అనుగుణంగా ఉంది. గత ఏరో ఇండియా నుంచి ఇప్పటివరకు మేము చాలా పురోగతి సాధించాం. అస్త్ర క్షిపణి, న్యూజనరేషన్ ఆకాశ్ మిసైల్, అండర్ వాటర్ అటానమస్ వెహికల్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెస్సెల్ వంటివి ఉన్నాయి. భవిష్యత్తులో మరింత వేగంగా ముందుకువెళతాం" అని పేర్కొన్నారు.

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ "దేశంలో వైమానిక రంగానికి బెంగళూరు రాజధాని. సృజనాత్మకత, ప్రపంచస్థాయి భాగస్వామ్యాలను ఆకర్షించేందుకు కర్ణాటక ఎప్పుడూ ముందుంటుందన్నారు. దేశ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల పరిశోధనల్లో 60శాతం ఇక్కడినుంచే వస్తాయి. వాణిజ్య, రక్షణ విమానాశ్రయాలను నిర్వహిస్తున్న ఏకైక నగరం బెంగళూరే" అని పేర్కొన్నారు.

ఈ ప్రదర్శనలో 27 దేశాల రక్షణ మంత్రులు, డిప్యూటీ మంత్రులు, 15 దేశాల రక్షణ, సేవారంగాల చీఫ్‌లు, 12 దేశాల రక్షణశాఖ కార్యదర్శులు పాల్గొంటారు. మొత్తం 80 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ వేదిక నుంచి తమ రక్షణ ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. ఇక రాష్ట్రంలో కార్యాలయాలు ఉన్న హెచ్ఎఎల్, బోయింగ్, ఎయిర్‌బస్, ఇస్రో, ఎన్ఎఎల్, రోల్స్‌రాయిస్, ఎయిర్ ఇండియా, జీఈ ఏరోస్పేస్, మహీంద్ర ఏరోస్పేస్ తదితరాల ఆధునిక ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో ఆకర్షణగా నిలువనున్నాయి.



# త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించిన రాష్ట్రపతి

ప్రయాగ్‌రాజ్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సందర్శించారు. ఆమె రాకను పురస్కరించుకుని త్రివేణి సంగమం వద్ద భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ప్రయాగ్‌రాజ్ విచ్చేసిన రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం భద్రతా సిబ్బంది వెంటరాగా ఫ్లోటింగ్ బోటుపై పర్యటించే సమయంలో వలస పక్షులకు ఆహారం కూడా అందించారు. ఆ తర్వాత త్రివేణి ఘాట్ వద్దకు చేరుకుని పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత పూజలు చేశారు.

### ప్రయాగ్‌రాజ్‌లో భారీగా స్తంభించిన ట్రాఫిక్

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. యూపీ ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం ఇప్పటివరకూ దాదాపు 44 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 26న ముగియనున్న మహా కుంభమేళాకు జన ప్రవాహం రోజు రోజుకీ పెరుగుతోంది. రద్దీ ఉన్నప్పటికీ తెల్లవారుజామున 3 గంటల నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర స్నానమాచరించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. సోమవారం కూడా ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల వందల కిలోమీటర్ల వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. కుంభమేళా ప్రాంగణంలో రద్దీ కారణంగా నిమిషాల్లో వెళ్లగలిగే ప్రాంతాలకు కూడా గంటల సమయం పడుతోంది.

# క్రిమినల్ కేసులుంటే ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారు?

- ◆సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది.



42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని.. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలాచోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని.. అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని.. దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

# భారతీయ రైల్వేకు అణు విద్యుత్?

న్యూఢిల్లీ: భారతీయ రైల్వేకు పెరుగుతున్న విద్యుత్ అవసరాల కోసం అణు విద్యుత్తుతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నట్లు రైల్వేశాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విద్యుత్ మంత్రిత్వ శాఖలను సంప్రదించామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో ఇటీవల పేర్కొన్నారు.

రైల్వేకు అణువిద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరికా ఘోష్ రాజ్యసభలో లేవనెత్తారు. శిలాజఇంధనం వినియోగాన్ని తగ్గించి అణువిద్యుత్ వినియోగించేలా రైల్వే అభివృద్ధి చేస్తుందా? ఇందులో పురోగతి సాగించిందా? అని అడిగారు. దీనిపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. "రైల్వేకు ఏటా పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా ప్రస్తుతమున్న, భవిష్యత్తులో ఏర్పాటయ్యే అణువిద్యుత్ ప్లాంట్ల నుంచి విద్యుత్ సేకరించేందుకు భారతీయ రైల్వే అన్ని మార్గాలను అన్వేషిస్తుంది" అని రైల్వే మంత్రి పేర్కొన్నారు.

అణువిద్యుత్ వినియోగం వల్ల కలిగే చిక్కులు, పర్యావరణంపై దీని ప్రభావంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అణువిద్యుత్ స్వచ్ఛమైన ఇంధన వనరుగా పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, తద్వారా కర్బన ఉద్గారాలు తగ్గుతాయన్నారు.

# ఒక్క పెన్నీ వృథా కూడా వద్దు



అమెరికా కరెన్సీలో అతితక్కువ విలువున్న పెన్నీ (సెంట్స్)లను కొత్తగా తయారు చేయడాన్ని నిలిపేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించారు. ఒక నాణెం మింటింగుకు రెండు పెన్నీల ఖర్చు వస్తోందని, ఇదంతా ఓ వృథా వ్యవహారంగా అభివర్ణించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెడుతూ.. "ఒక్కో పెన్నీ ముద్రణకు రెండు సెంట్లు ఖర్చు వస్తుంది. ఇది చాలా వృథా. అందుకే పెన్నీల తయారీ నిలిపేయాలని ట్రెజరీ సెక్రటరీని ఆదేశించా" అని పోస్టులో వెల్లడించారు. న్యూ ఆర్లిన్స్‌లో సూపర్ బౌల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఆయన స్వయంగా వెళ్లి వీక్షించారు. ఈ ప్రయాణం సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మస్క్ నేతృత్వంలోని డోజ్ ఇప్పటికే ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో పలు లోపాలను గుర్తించినట్టు వెల్లడించారు. అవి లేకపోతే అమెరికాపై ఇప్పటికంటే తక్కువ భారం ఉండేదన్నారు. ఇటీవల డోజ్‌కు ట్రెజరీలోని సమాచారం చూసేందుకు అనుమతులు లభించిన విషయం తెలిసిందే. ట్రంప్ 2.0లో భాగంగా ప్రభుత్వ ఖర్చులకు కళ్లెం వేయడంపై దృష్టిసారించారు. ఇప్పటికే పలు ఏజెన్సీల్లో వృథా వ్యయాలపై దృష్టిసారించింది. భారీగా ఉద్యోగులను తగ్గించే అంశంపైనా దృష్టి పెట్టింది.

**శ్వేతసౌధంలో ఫెయిత్ హౌస్..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శ్వేతసౌధంలో మరో మార్పునకు శ్రీకారం చుట్టారు. అధికారిక నివాసంలో ప్రతీ శుక్రవారం ఫెయిత్ హౌస్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనికి టెలిఇవాంజెలిస్ట్ పౌలా వైట్ నాయకత్వం వహించాలని పేర్కొన్నారు. ఆమెను ట్రంప్‌నకు ఆధ్యాత్మిక సలహాదారుగా భావిస్తుంటారు. అంతకుముందు రోజే అటార్నీ జనరల్ పామ్‌బోండి నేతృత్వంలో పనిచేసేందుకు ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేశారు. అమెరికా క్రిస్టియన్లపై వేధింపులు లేకుండా చేసేందుకు ఇది పనిచేస్తుంది. ఇవాంజెలికల్ క్రిస్టియన్లు ఆయనకు 2024 ఎన్నికల్లో బలమైన మద్దతుదార్లుగా వ్యవహరించారు. 2016లో బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఆందోళనలను పోలీసులు క్లియర్ చేసిన తర్వాత బైబుల్ పట్టుకొని శ్వేతసౌధం సమీపంలోని చర్చి వద్ద ట్రంప్ చిత్రాలు వైరల్‌గా మారాయి. కానీ, ఇటీవల ఎన్నికల ప్రచారం వేళ కాల్పుల నుంచి త్రుటిలో తప్పించుకొన్నారు. నాటినుంచి తాను మరింత దైవభక్తుడిగా మారిపోయానని ట్రంప్ చెబుతున్నారు.



# ప్రపంచ అభివృద్ధికీ మా భేటీ తోడ్పాటు

**అమెరికా పర్యటనపై ప్రధాని మోదీ వ్యాఖ్య**

అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను చేపట్టనున్నారు. త్వరలోనే ఆయన ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఈ పర్యటన వల్ల కలిగే ప్రయోజనాలతోపాటు ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో అందిన సహకారం గురించి మోదీ మాట్లాడారు.

"అమెరికా పర్యటన, నా స్నేహితుడు ట్రంపును కలిసేందుకు ఎదురుచూస్తున్నాను. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం.. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతానికి సహకరించింది. ఇప్పుడు దాన్ని కొనసాగించే అవకాశం తాజాగా దొరికింది. సాంకేతిక, రక్షణ, వాణిజ్యం ఇతర రంగాల్లోనూ భారత్-అమెరికా బంధం మరింత దృఢంగా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ భేటీ ఇరుదేశాలతో పాటు ప్రపంచ అభివృద్ధికి తోడ్పడుతుందని భావిస్తున్నాను" అని ప్రధాని మోదీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో నిర్వహించనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సుకు హాజరైన ప్రధాని.. ఆ కార్యక్రమానికి సహ-అధ్యక్షత వహించారు. కార్యక్రమం ముగియడంతో అమెరికా పర్యటనకు బయలుదేరారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు తర్వాత ప్రధాని తొలిసారి అమెరికా పర్యటనను చేపట్టారు.

## పాక్‌తో కలిసి చైనా నౌకాదళ విన్యాసాలు



పాక్ చేపట్టిన అమన్-2025 యుద్ధ విన్యాసాల్లో తాజాగా చైనా కూడా భాగమైంది. హిందూ మహా సముద్రంలో చైనా బలోపేతమవుతున్న వేళ ఈ పరిణామాలు మరింత ఆందోళనకరంగా మారాయి. ఫిబ్రవరి 7-12 వరకు జరిగే విన్యాసాల్లో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి. వీటిల్లో అమెరికా, జపాన్, ఇటలీ, మలేషియా సహా చైనావంటి దేశాలు ఉన్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్, హెలికాప్టర్, మెరైన్ దళాలు దీనిలో పాల్గొన్నాయి. వీరితోపాటు చైనాకు చెందిన సీనియర్ మిలిటరీ అధికారులు హాజరయ్యారు. హిందూ మహాసముద్రంలో యాంటీ పైరసీ ఆపరేషన్లను నిర్వహించడం, సముద్రమార్గాల సంరక్షణ కోసం వీటిల్లో పాల్గొన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇటీవలే మత్స్య పరిశోధన పేరిట చైనాకు చెందిన రెండు భారీ నౌకలు అరేబియా సముద్రంలోకి ప్రవేశించాయి. వీటిని లాన్ హై 101, 201గా గుర్తించారు. ఈ విషయాన్ని ఓపెన్ ఇంటెలిజెన్స్ నిపుణుడు డామియన్‌సైమన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. మారిటైమ్ ఇంటెలిజెన్స్ సేకరణ కోసమే బీజింగ్ వీటిని పంపినట్లు నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ నౌకలు తమ మత్స్యకారుల బోట్లకు అదే సమయంలో మిలిటరీకి అవసరమైన సమాచారం సేకరిస్తున్నట్టు భావిస్తున్నారు. ఈ నౌకలకు మాల్దీవుల్లోని చైనా అనుకూల ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్టు తెలుస్తోంది. లాన్ హై 101లో అండర్ వాటర్ డ్రోన్లు, రిమోట్ వెస్సల్స్ కూడా ఉన్నట్లు అనుమానం. ఇవి సముద్రగర్భాన్ని మ్యాపింగ్ చేయగలవని చెబుతున్నారు. ఇప్పటికే చైనా ఫిషింగ్ బోట్లను రానీయకూడదని పాకిస్థాన్, శ్రీలంకలోని మత్స్యకారులు ఆందోళనలు కూడా చేశారు.



**బందీల పరిస్థితి చూస్తుంటే..**

## మనసు చలించిపోతుంది: ట్రంప్

హమాస్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం అమలుచూస్తుంటే సహనం నశిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. బందీలను హోలోకాస్ట్ బాధితులతో పోల్చారు. హమాస్ విడుదల చేస్తున్న ఇజ్రాయెలీ బందీలను చూస్తుంటే మనసు చలించిపోతుందని అన్నారు. బందీలు నెలలతరబడి ఆహారం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నట్లు కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ చూస్తూ తాము ఎంతకాలం సహనంతో ఉంటామో తెలియట్లేదని పేర్కొన్నారు. హమాస్‌లో 491 రోజులు బందీలుగా ఉండి తాజాగా విడుదలైన ముగ్గురు ఇజ్రాయెలీలు ఎల్ షరాబీ (52), ఒహద్ బెన్ అమి (56), ఓర్ లెవీలు పూర్తిగా బలహీనంగా కనిపించడంతో వారి కుటుంబసభ్యులు, ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బందీలుగా మారకముందు, తరువాత వారికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. వాటిపై ట్రంప్ స్పందిస్తూ గాజాను స్వాధీనం చేసుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. తమ ఆధ్వర్యంలో దానిని పునర్ నిర్మించే బాధ్యత ఇతరులకు అప్పగిస్తామన్నారు. అయితే అంతిమంగా గాజాను తాము స్వాధీనం చేసుకోవాలనుకుంటున్నామన్నారు. హమాస్ తిరిగి బలపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయం లేదు కనుకే పాలస్తీనియన్లు శిథిలమైన గాజాలోకి రావాలనుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే దీని కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.



# తగ్గిన పెళ్లిళ్లు.. పెరిగిన విడాకులు

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో రెండో స్థానంలోకి వెళ్లిన చైనా.. కొంతకాలంగా జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశంలో కొన్నేళ్లుగా వివాహాలు భారీస్థాయిలో తగ్గిపోతున్నట్టు గణాంకాలు పేర్కొంటున్నాయి. గతేడాది మొత్తంగా 61 లక్షల వివాహ రిజిస్ట్రేషన్లు నమోదుకాగా.. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 20శాతం తగ్గడం గమనార్హం. ఇదే సమయంలో విడాకుల సంఖ్య పెరగడం చైనాను కలవరపాటుకు గురిచేస్తోంది.

జనాభా పెరుగుదల కోసం చైనా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. అక్కడి యువత మాత్రం వివాహాల వైపు మొగ్గు చూపడం లేదని తెలుస్తోంది. చైనా పౌరవ్యవహారాల శాఖ నివేదిక ప్రకారం.. 2024లో దేశవ్యాప్తంగా 61లక్షల వివాహ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఏకంగా 20.5శాతం తగ్గాయి. వివాహాల రిజిస్ట్రేషన్ మొదలుపెట్టిన 1986 నుంచి ఈ స్థాయిలో తగ్గడం ఇదే మొదటిసారి. 2013లో 1.3 కోట్ల వివాహాలు నమోదు కాగా.. ప్రస్తుతం ఈ సంఖ్య సగానికంటే తక్కువగా నమోదైంది.

**పెరుగుతోన్న విడాకులు..**

మరోవైపు దేశంలో విడాకుల సంఖ్య పెరుగుతున్నట్టు తాజా గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది 26 లక్షల జంటలు విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 28 వేలు అధికం. వీటి సంఖ్య తగ్గించేందుకు చర్యలు చేపట్టిన చైనా ప్రభుత్వం.. విడాకుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి 30రోజుల 'కూలింగ్-ఆఫ్' వ్యవధిని తప్పనిసరి చేసింది. 2021 నుంచి దీనిని అమలు చేస్తున్నప్పటికీ ఈ సంఖ్య పెరుగుతూనే ఉన్నట్లు తెలుస్తోంది.

**తగ్గుతోన్న శ్రామిక శక్తి..**

జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనాలో గతేడాది శ్రామిక జనాభా (16-59) 68.3 లక్షలు తగ్గినట్టు తాజా నివేదిక పేర్కొంది. మొత్తం జనాభాలో 60ఏళ్లకు పైగా వయసు కలిగిన వారు 22శాతానికి పెరిగినట్టు తేలింది. మొత్తంగా దేశంలో జనాభా తగ్గదలకు వివాహాల సంఖ్య తగ్గిపోవడమూ ఓ కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ.. యువత మాత్రం వివాహం, పిల్లల వైపు మొగ్గుచూపడం లేదు.

# కొనసాగుతున్న డెవిల్ హంట్

**అవామీలీగ్‌ను ఏరేస్తున్న తాత్కాలిక ప్రభుత్వం**



బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్ పేరిట దాడులు చేపడుతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ గుర్తులు, ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయి. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావొస్తున్న నేపథ్యంలో దేశంలో అస్థిరతను సృష్టించేవారిని ఏరివేస్తామని బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆర్మీ, పోలీసులు, ప్రత్యేక భద్రతా యూనిట్లు కలిసి ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఇప్పటివరకు 1,300 మందిని అరెస్టు చేశాయి. ఇటీవల షేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులు చేసి ధ్వంసం చేశారు. బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడికి పాల్పడ్డారు. దాంతో భవనం పూర్తిగా దెబ్బతిని.. మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈనేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్ కారణమని సమాచారం. ఆపరేషన్ డెవిల్ హంటును గాజీపూర్‌లో మొదలుపెట్టి దేశం మొత్తం అమలుచేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందు తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. అలాగే కొత్త ఆపరేషన్ కూడా హసీనా, అవామీ లీగ్ మద్దతుదారులపైనే అనే విమర్శలు వస్తున్నాయి. వీటిని బంగ్లా హోంమంత్రి తోసిపుచ్చారు. "డెవిల్ అంటే దేశ వ్యతిరేక శక్తులని అర్థం. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులు, చట్టాన్ని ఉల్లంఘించే, తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతోంది" అని వెల్లడించారు.



### క్రికెట్‌లో బ్యాటర్‌లా..

## విద్యార్థులు పరీక్షలపై ఫోకస్ పెట్టాలి

పరీక్షలకు హాజరవ్వబోయే విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ప్రతిఏటా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారన్న సంగతి తెలిసిందే. అలా ఈ సారి కూడా పరీక్షా పే చర్చా నిర్వహించిన మోదీ.. విద్యార్థులు, క్రికెటర్లను స్ఫూర్తిగా తసుకుని నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడిని.. మైదానంలో బ్యాటర్స్ తరహాలో హ్యాండిల్ చేయాలని అన్నారు. పరీక్షలే సర్వస్వం కాదని చెప్పిన మోదీ.. ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సలహా ఇచ్చారు.

"ఎంత ఒత్తిడి ఎదురైనా.. విద్యార్థులు, స్టేడియంలోని బ్యాటర్ల తరహాలో ప్రెజర్‌ను హ్యాండిల్ చేయాలి. ఎగ్జామ్ సహా ఇతర విషయాల వల్ల కలిగే ఒత్తిడిపై కాకుండా చదువుపైనే ఫోకస్ పెట్టాలి. స్టేడియంలో ప్రేక్షకులు కేకలేస్తూ, ఈలలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా గోల చేస్తున్నప్పటికీ.. ఓ నిజమైన బ్యాటర్ దృష్టి ఎప్పుడూ తన బంతిని బౌండరి బాదడంపై మాత్రమే ఉంటుంది. అలానే విద్యార్థులు కూడా కేవలం నేర్చుకోవడంపైనే దృష్టి పెట్టాలి. ఎగ్జామ్ వల్ల వచ్చే ఒత్తిడిపై కాదు " అని అన్నారు.

**సచిన్‌ను ప్రోత్సాహించినట్టుగా**

ప్రతి విద్యార్థిలో ఒక్కో రకమైన భిన్న టాలెంట్ ఉంటుందని, ఆ దిశగా వారిని ప్రోత్సాహించాలని టీచర్లకు మోదీ సూచించారు. పిల్లలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలని అన్నారు. ఈ సందర్భంగా భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ తెండూల్కర్‌ను ఉదహరించారు ప్రధాని మోదీ. 'సచిన్ తెండుల్కర్ కు చదువు కన్నా ఆటల పైనే ఆసక్తి ఎక్కువగా ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లి దండ్రులు ఆ దిశగానే సచిన్ ను ప్రోత్సహించారు.' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### హిట్‌మ్యాన్ ఇదే ఫామ్‌లో ఆడితే..

# టీమిండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ

**- మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహరుద్దీన్**

కొన్నాళ్లుగా బ్యాటింగ్‌లో విఫలమవుతున్న టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. ఇంగ్లాండ్‌తో కటక్‌లో జరిగిన రెండో వన్డేలో రోహిత్ (119: 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సలు) సెంచరీ బాదేశాడు. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న హిట్‌మ్యాన్.. 76 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట రోహిత్ ఫామ్‌లోకి రావడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ హిట్‌మ్యాన్ ఇదే జోరు కొనసాగించాలని ఆశిస్తున్నారు. రోహిత్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై భారత మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహరుద్దీన్ సంతోషం వ్యక్తం చేశారు. హిట్‌మ్యాన్ ఇదే జోరు కొనసాగిస్తే టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి వచ్చినందుకు సంతోషంగా ఉంది. నేను మ్యాచ్ చూడలేదు. కానీ, అతను బాగా బ్యాటింగ్ చేశాడని విన్నాను. సెంచరీ చేసినందుకు అతణ్ని అభినందిస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాణించాలని కోరుకుంటున్నా. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఇదే దూకుడు ప్రదర్శిస్తే భారత్ విజేతగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు' అని అజహరుద్దీన్ పేర్కొన్నారు. కటక్ మ్యాచ్ కంటే ముందు



రోహిత్ వరుసగా విఫలమవడంతో అతను రిటైర్‌మెంట్ తీసుకోవాలనే డిమాండ్లు వినిపించాయి. ఈ అంశంపై అజహరుద్దీన్ మాట్లాడారు.

'రిటైర్మెంట్ గురించి మాట్లాడే హక్కు ఎవరికీ ఉండదు. కొన్నిసార్లు ఇలాంటి వ్యాఖ్యలు బాధ కలిగిస్తాయి. రోహిత్ బాగా ఆడాడు. తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. అతను దానిని కొనసాగిస్తాడని ఆశిస్తున్నాను' అని వివరించారు.

ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి 15మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మెగా టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భద్రతా కారణాలరీత్యా పాక్ వెళ్లడానికి టీమిండియా నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడల్ నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే లీగ్ మ్యాచలతోపాటు సెమీ ఫైనల్, ఫైనల్ (క్వాలిఫై అయితే) దుబాయ్‌లోనే నిర్వహిస్తారు. టీమ్ ఇండియా ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది.

# మంగళగిరిలో అట్టహాసంగా ప్రారంభమైన ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

- **ఐఏ అండ్ ఏడీ ఉద్యోగుల ఆనందోత్సాహాల నడుమ ప్రతిష్టాత్మకంగా సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ప్రారంభం**
- **మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో నిర్వహించిన తొలి మ్యాచ్‌లో ఉమ్మడి ఏపి రాష్ట్రాల జట్టుపై కేరళ టీం విజయం**
- **ఉత్కంఠంగా సాగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్టుపై గెలిచిన తమిళనాడు టీం**
- **ఆద్యంతం ఆసక్తిగా సాగిన మ్యాచ్‌లు.. స్కోర్ బోర్డును పరుగులు పెట్టించిన యువ క్రీడాకారులు**
- **ఇండియన్ ఆడిట్స్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13వ తేదీ వరకు 4 రోజుల పాటు టోర్నమెంట్ నిర్వహణ**
- **విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్..**
- **ఆంధ్రాలో తొలిసారిగా ఈ పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్న సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరు**




మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ, తమిళనాడు వర్సెస్ కర్ణాటక మధ్య రెండు మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా జరిగాయి. ఐపీఎల్ తరహాలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను మైదానంలో ప్రదర్శించారు. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి ఏపీ(ఆంధ్ర-తెలంగాణ) కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు, దాదాపు 80 మంది క్రీడాకారులు మంగళగిరి స్టేడియానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గం.లకు ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు జెండా ఊపి టోర్నమెంట్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని తెలిపారు.. మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ ఇది అని అన్నారు. క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. మంగళగిరి స్టేడియం క్రీడలకు అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ స్టేడియంకు వచ్చే అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు చేపడితే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి రాష్ట్రంలో ఈ మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు.


టోర్నమెంట్ లో భాగంగా ఉమ్మడి ఏపి, కేరళ టీమ్‌ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత టాస్ గెలిచిన కేరళ టీం మొదట బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేపట్టిన ఉమ్మడి ఏపి జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది.. ఉమ్మడి ఏపి జట్టుకు చెందిన రవితేజ 40, యష్ కొటారి 26 పరుగులు చేశారు. కేరళ జట్టుకు చెందిన బౌలర్ అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. కార్తికేయ 11 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశారు. అనంతరం 97 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కి దిగిన కేరళ జట్టు కేవలం 18.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 100 పరుగులతో లక్ష్యం పూర్తి చేసి ఉమ్మడి ఏపి జట్టుపై ఘన విజయం సాధించింది..కేరళ జట్టులో మహమ్మద్ షన్ను 49 బంతులలో 43 పరుగులు చేశారు. శాలీ శ్యామ్సన్ 25 పరుగులు చేశారు. బౌలింగ్ విభాగంలో ఉమ్మడి ఏపి జట్టుకు చెందిన రవితేజ 1 వికెట్ తీసి 9 పరుగులు సమర్పించుకున్నారు. సన్నీ 1వికెట్ తీసి 15 పరుగులు ఇచ్చారు.

టోర్నమెంట్‌లో భాగంగా రెండో మ్యాచ్ తమిళనాడు, కర్ణాటకల మధ్య ఆద్యంతం ఉత్కంఠంగా సాగగా చివరికి కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత తమిళనాడు జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ ప్రారంభించిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్ల కోల్పోయి 169 పరుగులు చేసింది. కర్ణాటక జట్టు బ్యాట్స్ మెన్‌లు హెచ్. అర్జున్ 47 పరుగులతో అజేయంగా నిలవగా శరత్ బీఆర్ 23బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో 40పరుగులు చేశారు. కర్ణాటక జట్టు కెప్టెన్ జె సుచిత్ 16 బంతుల్లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 31 పరుగులు తీసి నాటౌట్‌గా నిలిచారు. తమిళనాడు జట్టు బౌలర్లు విఘ్నేష్, అశ్విన్ బాలాజీ, పాండియా రాజ్ ఒక్కో వికెట్ తీశారు. తమిళనాడు రాష్ట్ర జట్టు 170 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించి చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠంగా సాగిన పోరులో గెలిచింది. చివరి ఓవర్‌లో ఆరు బంతులకు 8 పరుగులు తీయాల్సి ఉండగా ఐదు బంతుల్లో ఏడు పరుగులు తీసి మ్యాచ్‌ను టై చేశారు. చివరి బాల్ ను బాట్స్ మెన్ ఎంతో చాకచక్యంగా బైస్ రన్ తీయటంతో మ్యాచ్‌ను గెలుపొందారు. తమిళనాడు జట్టులో వేదాంత్ భరద్వాజ్ 57 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్ లతో 83 పరుగులు చేసి మ్యాచ్ ను విజయతీరాలకు చేర్చాడు. విఘ్నేష్ 27 పరుగులు చేసి మ్యాచ్‌కు వెన్నుదన్నుగా నిలిచారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 2 వికెట్లు తీసి 13 పరుగులు ఇవ్వగా, జై 2వికెట్లు పడగొట్టి 31 రన్స్ ఇచ్చారు.

ఈ రోజు ఉదయం 9 గం.లకు ఉమ్మడి ఏపి జట్టు, తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.ల నుండి కేరళ, కర్ణాటక రాష్ట్రాల మధ్య మ్యాచ్ లు జరగనున్నాయి. ఈ కార్యక్రమం ప్రారంభమైన అనంతరం ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నీలం మణి శ్రావణిని నిర్వాహకులు అభినందించి బహుమతి అందజేశారు. గతంలో కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ సర్టిఫికేట్ పొందడమే గాక ఆక్లాండ్‌లో జరిగిన 84 ప్లస్ కేజీల ఈక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ క్లాస్ సబ్ జూనియర్ కోటాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావణి జాతీయ, అంతర్జాతీయ ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వాలు, ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థలు నుండి బహుమానాలు, ప్రశంసలు అందుకున్నారు.

చైతన్యరథం

బ్లో అప్



శార్వరి

# తండ్రీ కొడుకులు.. తాతా మనవళ్లుగా...

నటుడు బ్రహ్మానందం చాలారోజుల తర్వాత పూర్తిస్థాయి పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. ఇప్పటికే షూటింగ్ ముగించుకుని ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమాలో ఆయన కుమారుడు రాజాగౌతమ్ మనవడి పాత్రలో నటిస్తున్నాడు. అయితే, తాజాగా ఈ సినిమానుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ ఆద్యంతం ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు ఎమోషన్స్‌తో సాగింది.

థియేటర్ ఆర్టిస్ట్ అయిన బ్రహ్మ ఆనందం ఢిల్లీలో జరిగే నేషనల్ షోలో పాల్గొనాలని అనుకుంటాడు. అయితే, దీని కోసం డబ్బులు అవసరం పడటంతో, బ్రహ్మానందం మనవడిగా నటించేందుకు అంగీకరిస్తాడు. ఇక వారిద్దరి మధ్య జరిగే పరిణామాలను మనకు సినిమాలో కథగా చూపించబోతున్నట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ట్రైలర్‌లో రాజా గౌతమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్స్ కూడా పలికించిన తీరు ప్రేక్షకుల్లో సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తోంది.

దర్శకుడు ఆర్‌వీఎస్ నిఖిల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా రాహుల్ యాదవ్ నక్కా ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాలో వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని, రాజీవ్ కనకాల, సంపత్ రాజ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించగా శాండిల్య పీసపాటి సంగీతం అందిస్తున్నాడు.



# ఆ పొరబాటుకు మమ్మల్ని బలిచేయొద్దు



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా' చిత్ర ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు. ఇక ఈవెంట్‌లో నటుడు, 30 ఇయర్స్ పృథ్వీ కొన్ని వివాదాస్పద కామెంట్స్ చేశారు. ఓ రాజకీయ పార్టీని ఉద్దేశించి ఆయన చేసిన కామెంట్స్‌తో లైలా మూవీని బాయ్‌కాట్ చేయాలనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యింది.

దీంతో ఇష్యూపై తాజాగా లైలా మేకర్స్ ప్రెస్‌మీట్ నిర్వహించి తమ స్పందన తెలిపారు. ఈ ప్రెస్‌మీట్‌లో హీరో విశ్వక్‌సేన్, నిర్మాత సాహు గారపాటి పాల్గొన్నారు. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ.. "మా ఈవెంట్‌లో జరిగిన దానికి సారీ చెబుతున్నాను. సినిమాలో ఎవరో ఒక తప్పు చేస్తే మిగిలిన వాళ్లు తప్పు చేసినట్టేనా.. పృథ్వీ మాట్లాడిన విషయం మాకు తెలీదు. అతను మాట్లాడిన దానికి సినిమాకు సంబంధం లేదు. పృథ్వీ మాట్లాడిన దానికి సోషల్ మీడియాలో వేల ట్వీట్స్ అంటే ఎలా.. సినిమా బ్రతకాలా లేదా.. మేము చిరంజీవిని రిసీవ్ చేసుకోవడానికి బయటకు వెళ్లినప్పుడు ఆయన మాట్లాడాడు.. మా కంట్రోల్‌లో జరుగలేదు. చాలా కష్టపడి సినిమా తీశాము.. నేను ఈ వివాదాన్ని ఇంతటితో ముగిస్తున్నాను. మా ప్రమేయం లేనిదానికి మమ్మల్ని బలి చేయొద్దు." అంటూ తన వివరణ ఇచ్చారు. ఇక నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. 'బాయికాట్ లైలా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం చూసి షాక్‌కి గురయ్యాము. అది మా నోటీస్‌లో జరుగలేదు. సినిమాని అందరూ సినిమాగా చూడండి. గెస్ట్‌లుగా వచ్చిన వాళ్ళు ఏమి మాట్లాడతారో మాకు తెలీదు.' అని తెలిపారు. ఇలా పృథ్వీ చేసిన కామెంట్స్‌తో తమ సినిమాకు డ్యామేజ్ చేయొద్దంటూ వారు ఈ సందర్భంగా కోరారు.

# ఇష్టంలేని లవ్‌తో శ్రీవిష్ణు!



టాలీవుడ్‌లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదు తెచ్చుకున్న యంగ్ హీరో శ్రీ విష్ణు వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ దూసుకెళ్తున్నాడు. ఆయన నటించే సినిమాలు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాలుగా ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇక ఈ హీరో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సింగిల్'. కార్తిక్ రాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. లవ్ అంటే ఏమాత్రం ఇష్టం లేని పాత్రలో శ్రీవిష్ణు మరోసారి సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో రాబోతున్నాడు. ఈ సినిమాలో శ్రీ విష్ణు సింగిల్‌గా ఉన్నాడంటూ అతని పాత్రను ఇంట్రడ్యూస్ చేశాడు కమెడియన్ వెన్నెల కిషోర్. అయితే, అతడిని ఇద్దరు అమ్మాయిలు ప్రేమిస్తున్నారని ఈ సినిమా కథలోని నేపథ్యాన్ని తెలియజేశారు. ఇక మిగతా విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందేనని ఆయన తెలిపినట్టు ఈ వీడియో గ్లింప్స్ ముగించారు.

మొత్తానికి శ్రీవిష్ణు ఈసారి ట్రయాంగిల్ లవ్ స్టోరీతో పాటు బోలెడంత ఎంటర్‌టైన్‌మెంట్‌నూ పట్టుకొస్తున్నాడు. ఇక ఈ సినిమాలో అందాల భామ కేతిక శర్మ, ఇవానా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## శరవేగంగా 'కూలీ'

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన మాస్‌యాక్షన్ ఎమోషనల్ ఎంటర్టైనర్ 'జైలర్' అద్భుత విజయాన్ని సాధించింది. ఇదిలావుంటే ఈ క్రేజ్ ట్రిల్లర్‌కు కొనసాగింపుగా కూలీ (జైలర్ 2) రాబోతున్న సంగతి తెలిసిందే. ముగింపు దశలో ఉన్న సినిమా ప్రస్తుతం చెన్నైలో చిత్రీకరణ చేసుకుంటోంది. తాజాగా చెన్నై విమానాశ్రయం లో రజనీపై కీలక సన్నివేశాలను తీశారు. త్వరలోనే వైజాగ్, హైదరాబాద్ లలో ఆఖరి షెడ్యూల్ జరగబోతుంది. ఇక మార్చినాటికి చిత్రీకరణ పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నెలలోనే ఈ చిత్ర తొలి గ్లింప్స్ విడుదల చేయనున్నట్టు సమాచారం. నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడివున్న యాక్షన్ కథాంశంతో ఇది ముస్తాబవుతోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ జైలర్ 2ను కూడా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.

# 27న.. తకిట తదిమి తందాన

చిన్న బడ్జెట్ చిత్రం.. కొత్త నటీనటులు.. అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతి పంచుతున్నాయన్నారు. "తకిట తదిమి తందాన" చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసిన ఆయన చిత్రబృందాన్ని అభినందించారు.

"మర్డర్" మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్ర ఫస్ట్ లుక్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేశారు.

కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోటాటు నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు. ఈనెల 27న 'తకిట తదిమి తందాన' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాత చందన్ కుమార్ పేర్కొన్నారు. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది.



## శివశివా శంకరా.. అంటున్న కన్నప్ప



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ఆయన ప్రధాన పాత్రలో దర్శకుడు ముకేశ్ కుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలోని 'శివ శివా శంకరా' గీతాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ గురూజీ విడుదల చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లింక్ షేర్ చేశారు విష్ణు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ పాటను విజయ్ ప్రకాశ్ ఆలపించారు. మోహన్‌బాబు, ప్రభాస్, అక్షయ్‌కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ మూవీ ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది.